
# INDUCTIVE BIBLE STUDY

# ప్రేరణాత్మక బైబిలు అధ్యయనం

## లేఖనాల ద్వారా ప్రభావితమైన అధ్యయనం ఎలా చెయ్యాలి



## బైబిలు అధ్యయనంలో శిక్షణ

## మరియు ప్రసంగ సిద్ధపాటు

డాన్ ఫిన్‌ఫ్రాక్

# ఈ చేతి పుస్తకమును గూర్చి

అనేక సంవత్సరములు, వేలాది మంది క్రైస్తవ పనివారితోనూ, మరియు కాపరులతోను కలసి పనిచేసిన మీదట ఈ చేతి పుస్తకము సిద్ధపరచబడియున్నది. బైబిలు వ్యాఖ్యానగ్రంధములు, అధ్యయన బైబిలు మొదలగు బయటి వనరులు, చాలా సంధర్భాలలో ఆయా స్థానిక భాషలలో అందుబాటులో లేనందున, అవి లేకున్నా నాయకులు బైబిలును అధ్యయనం చేసేందుకు సహాయముగా ఉండాలి అన్న ఉద్దేశముతో ఇది సిద్ధపరచడమైనది.

లేఖనాల సరియైన తర్జుమాతోనూ, దేవుని వాక్యమును ఎలా జాగ్రత్తగా పరిశీలించాలి, ఎలా వివరించాలి, మరియు ఎలా ఆచరించాలి, అని ఈ అధ్యయనంలో పాల్గొనేవారికి ఉపదేశించడమైనది. ఈ ప్రేరణాత్మక బైబిలు అధ్యయన పద్ధతి ద్వారా లేఖనాలు మనకు సజీవంగా కనబడతాయి. ఈ అధ్యయన పద్ధతి ద్వారా లేఖనాలను సమగ్రంగా, వివరణాత్మకంగా నేర్చుకొనవచ్చును.

దేవుని వాక్యమును మరింత ప్రభావితముగా నేర్చుకోవాలి అన్న జిజ్ఞాస కలిగిన ఎవరికైనా సరే ఈ చేతి పుస్తకము ఎంతో సహాయం చేయగలదు. ఇది అనేక దేశములలో ఉపయోగించబడి ప్రపంచంలోని 25 భాషలకంటే ఎక్కువగా తర్జుమా చేయబడియున్నది.

*© 2003 Believers Church*
*All Rights Reserved*

# విషయ సూచిక


సమావేశ సమగ్రదృష్టి ____ 4

బైబిలులోని పుస్తకములు ____ 5

బైబిలు అధ్యయన పద్ధతి ____ 6

నిర్వచనము :

పరిశీలన ____ 7

వివరణ ____ 8

ఆచరణ ____ 11

వ్యక్తిగత బైబిలు అధ్యయన పటము ____ 13

అప్పగించబడిన పనులు (Assignments)

#1 - మూల వృత్తాంతము ____ 16

#2 - కవిత్వము ____ 21

ప్రేరణాత్మక బైబిలు అధ్యయన విధానము 22

#3 - పత్రికలు ____ 30

#4 - హెబ్రీ కావ్యము ____ 37

#5 - ప్రేరణాత్మక ప్రశ్నలు ____ 46

#6 - ఉపమానములు ____ 54

#7 - ప్రవచనము ____ 62

అప్పగించబడిన ఐచ్ఛిక పనులు

యోహాను 13 ____ 75

ఫిలెమోను ____ 80

యెషయా 55 ____ 87

అనుబంధం (Appendix)

బైబిలు అధ్యయనము ఎలా ప్రారంభించి నడిపించాలి ____ 95

నేను ఎలా సిద్ధపడతాను ____ 96

నీ నాయకత్వమును స్వపరిశీలన చేయుట ____ 97


పరిగణింపవలసిన కొన్ని సామాన్య విషయాలు ____ 99

చిన్న గుంపుల శక్తి ____ 101

# సమావేశ సమగ్రదృష్టి

**పార్శ్యభాగము నుండి**

**ముఖ్యమైన అభిప్రాయములు**



బైబిలు వ్రాయబడిన విధానములు :

1. వృత్తాంతము
2. పత్రికలు
3. ఉపమానములు
4. కావ్యము
5. ప్రవచనం

1. xxxx xxx xx xxx
   a. xx xxx xx
   b. xxx xx xxx
2. xx xxxxx xxx xx x
3. xxx xxx x xxxx x
4. xx xxx xxxx xx

**పటము**

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| 1. xxxx xx xxxx<br>a. xx xxx xx<br>b. xxx xx xxx<br>c. xx xxxxxx<br>d xx xxx<br><br>2. xx x xxxxx<br>a. xx xxxx<br>b. xxx xxxxx | Xxxxxx xxx xx xxx<br>Xxxxxxx ss ss ss<br>xxx xxxx xxx x xxx<br>xxxx xx xxxx<br><br>xxxx x xxxx x xxx x<br>xxxx x xxxx x<br>xxxxxx xxx x xxx | Xx xxxx xxxxxx<br>xx xxx xxxx x<br>xxxx xx x xxxx<br>x<br>xxx x xxx xx x<br>xxxxxx x xx<br><br>xx xxxx xxxxx x<br>x xxxxx xx xxxx<br>x xx x xxxx |

**ప్రసంగపు సంక్షేపము**

1. xxxx xxx xx xxx
   a. xx xxx xx
   b. xxx xx xxx
2. xx xxxxx xxx xx x
3. xxx xxx x xxxx x
4. xx xxx xxxx xx

**ప్రేరణాత్మక ప్రశ్నలు**


1. xxxx xxx xx xxx
   a. xx xxx xx
   b. xxx xx xxx
2. xx xxxxx xxx xx x
3. xxx xxx x xxxx x
4. xx xxx xxxx xx



**ప్రసంగం**




**బైబిలు అధ్యయనం**




# బైబిలు అధ్యయన పద్ధతులు


బైబిలు అధ్యయనములో అతి సాధారణముగా ఉపయోగించే
3 పద్ధతులు ఏవనగా

- **ప్రేరకమైన** – "వాస్తవములను లాగును"
  **<u>Inductive</u>**

- **అనుమానిత** – "ప్రాథమికాంశముతో ఆరంభమగును"
  **<u>Deductive</u>**

- **ఊపుతెచ్చుకొనటానికి వాడే బల్ల** – "అభిప్రాయమును పంచుకొనును"
  **<u>Spring board</u>**

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |




# లకు
# నిర్వచనము


## మూలపాఠము ఏమి చెప్పుచున్నది?

❖ మూలపాఠమును పలుమార్లు చదువుము.

❖ మొదటిగా ప్రభావం కలిగించినవాటిని నమోదు చేయుము.

❖ ఎవరు, ఏమిటి, ఎప్పుడు, ఎక్కడ అనువాటిని నమోదు చేయుము.

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|




# లకు
# నిర్వచనము

## మూలపాఠము యొక్క అర్థమేమిటి?

❖ అక్షరార్థముగా వివరించుము

❖ పూర్వోత్తర సందర్భమును అధ్యయనం చేయుము

❖ లేఖనము లేఖనమును వివరింపనిమ్ము

❖ క్రొత్తనిబంధన ప్రాధాన్యత తీసుకొనుము

# వివరణకు కొన్ని మార్గదర్శకములు

దేవుని వాక్యమును సరిగ్గా అర్థముచేసుకొనుటకు కొన్ని మార్గదర్శక సూచనలను పాటించుట అవసరము. వీటిని పరిశీలించుటవలన ఎల్లప్పడు సరియైన ముగింపు ఉంటుందన్న హామి ఏమీ లేదు, గాని వాటిని నిర్లక్షం చేయుటవల్ల చాలాసార్లు పొరబాట్లు జరిగే అవకాశం ఉంటుంది.

ఇవి తరచుగా నిర్లక్ష్యం చేయబడుచున్న కొన్ని మౌలిక సూత్రములు

## I. లేఖనములను నీ అనుభవముతో వివరించుట : నీ అనుభవముతో లేఖనములను వివరించరాదు.

ప్రజలు తమ అనుభవాలతో లేఖనములను వివరించినప్పడు, వారి అనుభవములే అధికార ప్రమాణముగా మారిపోవును. దేవుని వాక్యమే ప్రామాణికమైనది, మరియు మన జీవితాలు లేఖన అధికారము క్రింద ఉండాలి.

ఎప్పడైన ఒక క్రైస్తవుడు తన విషయంలో పని చేసిన ఒక పద్ధతిని సార్వత్రికంగా ఇతరులకు అన్వయించినప్పడు ఆ పద్దతి తనంతట తానుగా దేవుని ఆజ్ఞలకు ఆచరణాత్మకమైనదిగా ఉన్ననూ సరే, అతడు నియమమును అతిక్రమించే ప్రమాదంలో ఉన్నాడు. ఉదాహరణకు ఒక వ్యక్తి అప్ప పద్ధతిలో (Credit Card) సరుకులు కొనడం పూర్తిగా నిలిపివేసి, ఈ విషయంలో తన సమస్యపై విజయం సాధించాడు గనుక, ఇతరులెవరైనా అప్పల విధానంలో కొనడం గాని, Credit Card కలిగి ఉండటంగాని చేస్తే అది లేఖనాల హెచ్చరికను అతిక్రమించుటమే అవుతుందని ఒత్తిడి చేయసాగాడు. (రోమా 13:8) ఈ పరిస్థితిలో ఆ వ్యక్తి లేఖనాలను తన అనుభవంలోని వెలుగులో వివరించాడు, బైబిలు నియమము కంటే తన అనుభవమునే ప్రామాణికముగా చేసాడు.

## II. లేఖనములో లేని పిడివాదము (అహేతుకమైన) కలిగి యుండరాదు.

బైబిలులోని అనేక భాగములు ముగింపు లేనివిగా ఉన్నవి. బైబిలు చెబుతున్నదానికంటే ఎక్కువగా చెప్పకుండా జాగ్రత్తగా ఉండు, ధరించే దుస్తువులు, జీవనప్రమాణాలు, సంఘ పరిపాలన, మొదలగు విషయాలలో, వ్యక్తిగత అనుభవములతో కలిగే సమస్యలాగే లేఖనాలు ఇవ్వని ముగింపును ఒకడు తన ముగింపుగా ఇవ్వవచ్చు. ఈ పరిస్థితుల్లో ఇలాంటి ముగింపును ఎవరైనా తీసుకుంటే వారి దృష్టిలోని అభిప్రాయాలను విమర్శింపవద్దు, విషయాలను వేరే కోణం నుండి దృష్టించే వారిని కూడా మనం ప్రేమించాలి.

## III. ఒక భాగము అక్షరార్థముగా కాక అలంకార రూపములో ఉన్నప్పడు దాని నిర్ధారణ చేసుకో.

బైబిలులోని ఏ భాగమైన అలంకారరూపముగా వ్రాయబడియున్నప్పడు దానిని నీవు అలంకార రూపముగానే పరిగణించాలి. అనేక చోట్ల బైబిలు ఫలానా భాగమును అలంకారరూముగా పరిగణించాలని సూచిస్తోంది. సందర్భానుసారంగా కొన్ని సంభవాలు, సన్నివేశాలు, స్థలములు అక్షరార్థముగాను అలంకారముగానూ ఉండవచ్చు. గలతీ 4 సూచిస్తున్నట్లు సీనాయి పర్వతము దాస్యమునకు సూచనగానూ, యెరుషలేము కృపకు సూచనగాను ఉన్నది. ఇవి అక్షరార్థముగా భౌగోళిక స్థలములయినను అవి ఆత్మీయ సత్యాలకు సంకేతాలుగా ఉన్నాయి.

వివరించబడిన పాత్రకు చెప్పబడినది భిన్నముగా ఉన్నప్పడు ఆ భాగము అలంకార రూపమని పరిగణించాలి. ఉదాహరణకు : ఒక వ్యక్తిని, సజీవమైన దానిని గురించి వివరించుటకు, ఏదైనా ఒక నిర్జీవమైన వస్తువును ఉపయోగించినప్పడు. ఆ చెప్పబడిన దానిని అలంకార రూపముగా గుర్తించాలి. యోహాను సువార్తలో, యేసు "ద్వారము", "రొట్టె", "నీరు" మొదలగు వాటితో పోల్చబడ్డాడు. ఈ మాటలన్ని అలంకారరూపముగా వాడబడియున్నవి.

ఫిలిప్పీ పత్రిక 3:2లో పౌలు "కుక్కల విషయమై జాగ్రత్త" అని, రక్షణకు సున్నతి అవసరమని బోధించె ఒక గుంపు అబద్ధబోధను గురించి వివరించి, హెచ్చరించెను. అందువలన "కుక్కలు" అలంకారరూపముగా పరిగణించాలి. లూక 13:32లో యేసు, "వెళ్ళి ఆ నక్కతో చెప్పము...." అని చెప్పెను. హేరోదును చూపుతూ ఆయన ఇది చెప్పెను. అందుచేత ఇది అలంకార రూపముగా గ్రహించాలి.

బైబిలునందు ఒక మాట అలంకారరూపముగా వాడబడి వేరువేరు స్థలములలో వేరు-వేరు అర్థములను కలిగియున్నది. ఉదాహరణకు; "సింహము" అని సాతానును చూపెడుతూ 1పేతురు 5:5 లోను "సింహము" యేసుక్రీస్తును సూచిస్తూ ప్రకటనలోనూ చెప్పబడినది. సాధారణముగా సంధర్బాన్ని బట్టి అలంకారరూపమునకున్న సరియైన అర్థమును నిర్ణయించవచ్చు.

ఒక మాట ఏకకాలములో అక్షరార్థముగానూ, అలంకారముగాను ఉండనేరదు. ఒక వాక్యములోని ఒక మాట అలంకారరూపమైన అర్థమును మార్చివేస్తుంది. అక్షరార్థ వివరణ సరిపోయినప్పడు, సంధర్బము అసాధ్యపరచితే తప్ప అలాగె వాడాలి.

## IV. లేఖనాలను హేతుబద్ధముచేయరాదు :

బైబిలులో చెప్పబడినవాటిని ప్రస్తుతకాల తత్వశాస్త్రముతో కాని, మరియు సమకాలీన వైజ్ఞానిక శాస్త్రములతోకాని వివరించుటకు ప్రయత్నించరాదు. అలాంటి ఆలోచనలు చాలా సార్లు చెప్పబడిన వాటి కాలముతో మారును. ఏది ఏమైన, బైబిలు గ్రంథము, నిత్యమైనది మరియు ఎన్నటికీ మారనిది. చాలా సంవత్సరాల వరకు లౌకిక చరిత్రకారులు బైబిలు యొక్క నిబద్ధత పట్ల అపనమ్మకము కలిగియుండిరి. ఎందుకనగా లేఖనాలలో చెప్పబడిన హిత్తీయులు అను జనాంగము యొక్క ఉనికిని గూర్చిన ఆధారమేది పురావస్తుశాస్త్రజ్ఞులకు దొరకలేదు. తరువాత 1907లో పురావస్తుశాస్త్రజ్ఞులు హిత్తీయులు నివసించిన స్థలమును వారి ఉనికిని గూర్చి తెలియజేసే శిలాశాసనములను టర్కీలో కనుగొన్నారు.

విజ్ఞానము ధ్రువీకరించలేని లేక లేఖనాలు వివరింపలేని బైబిలులోని కథనములను ప్రస్తుత వైజ్ఞానిక ఆధారాలపై నిరూపించలేనందుకు క్షమాపణ కోరవలసిన అవసరత ఎంత మాత్రము లేదు. ఎందుకనగా బైబిలు దేవుని వాక్యము మరియు అక్షరాల సత్యమై యున్నది. ప్రతి సూచకక్రియ మరియు చెప్పబడిన ప్రతి కథనము నిజమని తప్పక పరిగణించవలసినదే.


## V. లేఖనములను ఆధ్యాత్మీకరించరాదు

ప్రతి వాక్యములోను "ఆత్మీయ సత్యములను" కనుగొనాలన్న తపనచేత ప్రయత్నము చేసే అనేక మంది వ్యక్తులు బైబిలులోని "ఒక భాగమును చదివి" అసమర్థమైన పద్ధతిలో నిర్ణయించి ఉపయోగించి ఒక సరియైన ముగింపునకు రావాలని అనుకుంటారు. ఒక వ్యక్తి ఈ పద్దతిని ఉపయోగిస్తే అప్పడు అదే పద్ధతిలో వేరు సంధర్భములో తనంతట తానుగా మోసపోవుటకు ఆస్పదము కల్పించుచున్నాడు.

ఉదాహరణకు అపో. కార్య. 28లో పౌలును ఒక విషసర్పము కాటువేయగా అద్భుత రీతిలో స్వస్థపరచబడ్డాడు. ఈ సందర్భమును ఎవరైనా ఆధ్యాత్మీకరించి "సర్పము అనగా సాతాను ఎల్లప్పడు నీతిమంతులపై బడును, కాని ఓటమి ఎల్లప్పడు సాతానుదే" అని చెప్పవచ్చు.

ఈ ముగింపు సరియైనదే కావచ్చు, లేఖనాలలో మరొక చోట అలా చెప్పబడి కూడా ఉండవచ్చును, కాని అపో.కార్య. 28. అలాంటి ముగింపును ఉపదేశించుటలేదు. ఇది కేవలము దేవుని వాక్యమును పొరపాటుగా ఉపయోగించడమే అవుతుంది.

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |




# లకు

# నిర్వచనము

## నేనెలా స్పందించాలి ?

❖ వెంబడించుటకు ఆదర్శం?

❖ పాపమును విడిచిపెట్టుటకు?

❖ పొరపాట్లను తప్పించుటకు?

❖ విశ్వసించుటకు వాగ్దానములు?

❖ లోబడుటకు ఆజ్ఞలు?

❖ చర్య తీసుకొనుటకు?

# వ్యక్తిగత బైబిలు అధ్యయన పటము

| విధానాలు | కథా విధానాలు (వృతాంతము) | బోధనాత్మక మరియు ప్రోత్సాహక విధానములు (పత్రికలు) | కవిత్వము, ఉపమానములు, ప్రవచనాత్మక ప్రకటనల విధానములు |
|---|---|---|---|
| **ఉదాహరణ** | చరిత్ర-సంభవాల వివరణ<br><br>సువార్తలు, అ॥కార్య, నిర్గమ, లేవీ, సంఖ్య మొ॥ మరియు పా.ని. రాజుల నమోదు. | ఒక అంశమును గూర్చిన తార్కిక అభివృద్ధి.<br><br>పౌలు పత్రికలు - గలతీ, రోమా, తీతు మొ॥<br><br>పేతురు, యోహాను, యాకోబుల వ్రాతలు మరియు యేసు బోధలోని కొన్ని వివరణలు | అభిప్రాయములను నమూనాలుగా క్రమపరచడం. గురుతులను మరియు సాదృశ్యములను ఉపయోగించి తమ ఉద్దేశమును వ్యక్తపరిచారు.<br><br>కీర్తనలు, పరమగీతములు, యెషయా, యిర్మియా మరియు యేసు ఉపమానములు మొ॥ |
| **విధానముల ప్రధాన పోలికలు** | ప్రజలు, స్థలములు, సంభవాలు మరియు ఉద్వేగములు. | అభిప్రాయములు, మాటలు, క్రియాపదములు, అంశము, వస్తువులు మరియు రచనా భాగముల ఏర్పాటు. | గురుతుల సూచనలను సమాంతరమైనవాటిని, సాదృశ్యములను మొ॥ వాటికోసం చూడుము<br><br>రూపకాలంకార (చిత్రపట) భాష. |
| **మౌలిక పరికరములు**<br><br>**పరిశీలన** | అడుగు ➢ ఎవరు?<br>➢ ఏమిటి?<br>➢ ఎప్పుడు?<br>➢ ఎక్కడ?<br>➢ ఎలా?<br><br>సంఘటనను మరల చెప్పట.<br><br>పాత్రల మధ్యలోని సంబంధాలను కనుగొనుట.<br><br>ఉద్వేగాలను అనుభవించుటకు ప్రయత్నించుము.<br><br>ప్రతి పాత్రతో నిన్ను పోల్చుకో<br><br>నీవు ఏమి చూస్తున్నావు? అనుభవించు? ఆలోచించు? | పాఠ్యభాగములోని అభిప్రాయములను అభివృద్ధి చేయుటకు సంక్షిప్త వర్ణన.<br><br>పునరావృతమైన మాటలను గమనించు.<br><br>చూడుము<br>➢ పోలికలు<br>➢ వ్యత్యాసములు<br>➢ మార్చబడుచున్న మాటలు.<br>• అందువల్ల<br>• దానినిబట్టి<br>• ఎందుకనగా<br>• కొరకు<br>• అప్పటి నుండి<br><br>అంతటిని అర్థము చేసికొనుటకు ప్రతి మాట ప్రాముఖ్యమవుతుంది. | హెబ్రీ కవులు సమాంతరమైన దానిని ఉపయోగించి ఒకే అభిప్రాయమును రెండు విధాలుగా చెప్పిరి.<br><br>ప్రకృతిలోని కొన్నిటికీ పోల్చి చెప్పట ద్వారా మనుష్యని ప్రవర్తనను చెప్పటకు వాడిన కథనమే ఒక సామెత ఉదా: సామె 5:3<br><br>ఒక ఉపమానము కళాత్మకమైనదై ఉండి. యేసు దీనిని ఉద్దేశ పూర్వకముగా ఉపయోగించుట ద్వారా వినుటకు ఇష్టపడని వారినుండి సత్యమును దాచెను.<br><br>ప్రవచనాత్మక ప్రకటనలు దైవికముగా ప్రేరేపించబడిన ప్రస్తుత మరియు భవిష్యత్తులోని ప్రకటనలను చెప్పెను. |

# వ్యక్తిగత బైబిలు అధ్యయన పటము

**వివరణ**

**మూడు విధానములను వివరించుటకు గల ఉపకరణములు మరియు వివరణకు ఒక్కటే**

రచనాభాగమును వింటున్న ప్రజలకు దాని అర్థమేమిటి అని ముందుగానే తెలుసుకునే ప్రయత్నం.

1. గ్రంధకర్త ఈ విధముగా వ్రాయుటలో గల అతని ఉద్దేశమేమి?
    - చూడు
    - తెలుసుకో
    - ఆలోచించు
2. ఎందుకు దీని వ్రాసెను?
3. బైబిలు కాలములో ఆ సంస్కృతిలో ఇది వినిన ప్రజలకు దీని అర్థమేమై యుండెను?

**కొన్ని ప్రాధమిక ఉపకరణములు**

మంచి బోధను మరియు ప్రోత్సాహమును కలిగించే కొన్ని ఉపకరణములు

(a) ఈ ఆలోచనకు గల కారణమేమి?
(b) గ్రంధకర్త ఎందుకు దాని వాడెను?
(c) వేరే మాట ఉపయోగిస్తే ఎలా ఉండేది?
(d) అందులోని ఉద్దేశమేమి?
(e) ఉద్దేశాన్ని అనుసరించేముందు, సంభవానికి ఉద్దేశముకు మధ్యలోగల సంబంధమేమిటి?
(f) పాఠ్యాధార సందర్భము ఎంతో ముఖ్యం.

**ఆచరణ**


**ఆచరణకు కూడా మిగితా మూడు విధానములకు ఉన్న ఉపకరణాలే**

1. ఉపదేశము కొరకు పరిశుద్ధాత్మకు మనవి I కొరి. 2:9-16.
2. ప్రధాన అంశమును నీ జీవితానికి అన్వయించకో. ఎలా,

| | |
|---|---|
| నేను/మేము అనుసరించుటకు | ఆదర్శమేదైనా ఉందా? |
| నేను/మేము విడిచిపెట్టవలసిన | పాపము ఉన్నదా? |
| నేను/మేము తప్పించుకొనవలసిన | పొరపాటు ఉన్నదా? |
| నేను/మేము హక్కుతో అడగవలసిన | వాగ్ధానము ఉందా? |
| నేను/మేము లోబడవలసిన | ఆజ్ఞ ఏదైనా ఉందా? |

3. కాబట్టి, ఏమిటి?
    దీని గురించి నేనేమి చేయదలచాను?
    ఇది నా జీవితంలో ఏ మార్పును కలిగిస్తుంది?
    నేను నా జీవితంలో ఏ నిర్ధష్టమైన ప్రణాళికలను చేయగలను?
    నేను ఏమి చెయ్యాలి?
    నేను అది ఎలా చెయ్యాలి

**కొన్ని ప్రాధమిక ఉపకరణములు**



# Assignment

# అప్పగింత

# వృత్తాంత మూల పాఠము

వృత్తాంత రూపములో వ్రాయబడిన అనేక పుస్తకములు లేఖనాలలో కలవు. ఈ కథనాలన్ని అర్థంచేసుకోడానికి సులభమైనవి. పాత నిబంధనలో వృత్తాంత పరమైన పుస్తకాలు అనగా పాత నిబంధనలోని మొదటి పంచ గ్రంధములు (ఆదికాండము నుండి ద్వితీయోపదేశకాండము) మరియు చరిత్ర పుస్తకాలు (యెహోషువ నుండి ఎస్తేరు) వరకు క్రొత్త నిబంధనలో వృత్తాంత పరమైన పుస్తకాలు అనగా (క్రొత్త నిబంధనాలలోని మొదటి నాలుగు సువార్తలు మరియు అపోస్తలుల కార్యములు కలిగి యున్నవి.

మొదటి అసైన్‌మెంట్ (అప్పగింతపని) కోసం మీరు ఈ మూల పాఠములకు సంబంధించిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. ఈ ప్రశ్నలు ప్రేరణాత్మక ప్రశ్నలలో ప్రతిదానిని తేటపరచేందుకు రూపించబడినవి. అవి, పరిశీలన, వివరణ, ఆచరణ. మునుముందున్న అప్పగింతపని మీ ప్రేరణాత్మక ప్రశ్నలను మీరే స్వయంగా ఏర్పరచుకొనుటకు అభ్యాసము చేసికొందురు.

## అప్పగింత # 1 (Assignment)

1. మూల పాఠమును పలుమార్లు చదవండి (మార్కు 2:1-12) సమయం తీసికొని, జాగ్రత్తగా గమనించండి.

2. తరువాతి పేజిలోని ప్రశ్నలకు సమాధానాలివ్వండి. ఆప్పగించబడిన పనిని ముగించాలని మరచిపోవద్దు. ఒక ప్రశ్న యొద్దనే ఎక్కువ సమయం వెచ్చించి సమయమును వృధా చేయవద్దు.

# మార్కు 2:1-12 (మూలపాఠము)

1. కొన్ని దినములైన పిమ్మట ఆయన మరల కపెర్నహూములోనికి వచ్చెను.
2. ఆయన యింట ఉన్నాడని వినవచ్చినప్పుడు అనేకులు కూడివచ్చిరి గనుక వాకిటనైనను వారికి స్థలము లేకపోయెను. ఆయన వారికి వాక్యము బోధించుచుండగా!
3. కొందరు పక్షవాయువుగల ఒక మనుష్యుని నలుగురిచేత మోయించుకొని ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి.
4. చాలామంది కూడియున్నందున వారాయనయొద్దకు చేరలేక, ఆయన యున్నచోటికి పైగా ఇంటి కప్పు విప్పి, సందుచేసి పక్షవాయువుగలవానిని పరుపుతోనే దింపిరి.
5. యేసు వారి విశ్వాసము చూచి కుమారుడా, నీ పాపములు క్షమింపబడియున్నవని పక్షవాయువుగలవానితో చెప్పెను.
6. శాస్త్రులలో కొందరు అక్కడ కూర్చుండియుండిరి.
7. వారు - ఇతడు ఇట్లెందుకు చెప్పచున్నాడు? దేవదూషణ చేయుచున్నాడు గదా; దేవుడొక్కడే తప్ప పాపమును క్షమింపగలవాడెవడని తమ హృదయములలో ఆలోచించుకొనిరి.
8. వారు తమలో తాము ఈలాగున ఆలోచించుకొనుట యేసు వెంటనే తన ఆత్మలో తెలిసికొని - మీరీలాటి సంగతులు మీ హృదయములలో ఎందుకు ఆలోచించుకొనుచున్నారు?
9. ఈ పక్షవాయువుగలవానితో - నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పట సులభమా? నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని చెప్పట సులభమా?
10. అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని వారితో చెప్పి.
11. పక్షవాయువుగలవానిని చూచి - నీవు లేచి నీ పరుపెత్తికొని యింటికి పొమ్మని నీతో చెప్పచున్నాననెను.
12. తత్క్షణమే వాడులేచి, పరుపెత్తికొని, వారందరి యెదుట నడచి పోయెను గనుక, వారందరు విభ్రాంతినొంది - మనమీలాటి కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పకొనుచు దేవుని మహిమ పరచిరి.

# మార్కు 2:1-12 సంబంధించిన ప్రశ్నలు

ప. 1. కథలో పేర్కొనబడిన ప్రజలు ఎవరు?

ప. 2. కథలో యేసు ఆసమయంలో ఎక్కడుండెను?

ప. 3. ఏమి జరిగింది? కథను పూర్తిగా నీ స్వంత మాటలతో కూర్చుము.

వి. 4. పక్షవాయువుగలవాని శరీరసంబందమైన సమస్యలేమై యుండెను.

ప. 5. అతడు యేసు దగ్గరకు వెళ్ళుటకు ఎంత కష్టమై ఉండేది?

వి. 6a. ఆ నలుగురు వ్యక్తులు ఎలాంటివారై యుండిరి?

వి. 6b. వారెందుకు అంతగా పట్టుదల కలిగి యుండిరి?

వి. 6c. ఆ సమయంలో ఎవరి విశ్వాసమును గురించి యేసు మాట్లాడుచుండెను?

వి. 7. "కుమారుడా, నీ పాపములు క్షమించబడి యున్నవి" అని యేసు ఎందుకనెను?

వి. 8. యేసు చెప్పినదానికి ప్రతిగా శాస్త్రులు ఏమని ప్రశ్నిస్తున్నారు?

వి. 9. వారి ప్రశ్నలకు సమాధానమివ్వడం యేసు ఎప్పుడు మొదలుపెట్టెను?

వి. 10. వ. 9-11 మరల చదవండి, ఏది చెప్పుటకు సులభము? ఎందుకు?

వి. 11. పాపము మరియు పక్షవాతముల మధ్య సమానతలేమిటి?

వి. 12. పక్షవాతము కలిగినవారు నిజానికి దేనిలాంటివారు?

వి. 13. యేసు పాపులకు చేయుదానిలో ఏదైనా సంకేతమును (గురుతు) చూచుచున్నావా?

ఆ. 14a. ఆత్మీయంగా పక్షవాతము కలిగిన ఎవరినైనా యేసు దగ్గరకు మోసుకెళ్ళగలిగిన విశ్వాసం నీకున్నదా?

నీవు అలా చేయగలిగే కొన్ని విధానములను పట్టిక చేయుము.

ఆ. 14b. ప్రజలను క్రీస్తునొద్దకు నడిపించునప్పుడు, నీవు ఎదుర్కొన్న ఆటంకాలను పట్టిక చేయుము. వాటిని నీవెలా జయించావు?

ఆ. 15. నీవు పాపులపట్ల శ్రద్ధ కలిగియున్నావని చూపుటకుగల కొన్ని ఆచరణాత్మక మార్గములను పట్టిక చేయుము.

ఆ. 16. ప్రజలను క్రీస్తునొద్దకు నడిపించుటకు, ఇతరులతో కలిసి నీవు ఎలా పని చేయగలవు?

**నీవు ప్రజల యొద్దకు వెళ్ళుచున్న వార్తావాహకుడివి.**

**పాపము పక్షవాతము కలిగించునని గుర్తుంచుకో!**

# మార్కు 2:1-12

| | | |
|---|---|---|
| **ప** | = | పరిశీలన ప్రశ్నలు |
| **వి** | = | వివరణ |
| **ఆ** | = | ఆచరణ |

**సూచన :** ఇది ఒక మాదిరి, సంపూర్ణమైన అధ్యయనం కాదు.

1. __________

2. __________

3. __________

4. __________

5. __________

6. a. __________

   b, __________

   c. __________

7. __________

8. a. __________

   b, __________

9. ______________________________

______________________________

______________________________

10. ______________________________

______________________________

11. ______________________________

______________________________

12. ______________________________

______________________________

13. ______________________________

______________________________

______________________________

14 a. ______________________________

______________________________

b. ______________________________

______________________________

1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

15. ______________________________

______________________________

______________________________

16. ______________________________

______________________________

______________________________

# కవిత్వము

హెబ్రీ కవిత్వములు అలంకార రూపములతో (అక్షరార్థముగాని) నిండియున్నవి. ఆలాంటి భాష, పదముల ప్రయోగములు చదువరులకు ఒక "రూపమును" సృష్టించుకొనుటకు వీలు కలుగును.

హెబ్రీ కవిత్వములలో ప్రత్యేకత ఏమిటనగా, రెండు విభాగాల మధ్య, రెండు వరుసలమధ్య అనుసంధాన సంభంధాన్ని కలిగించడమే. ఈ సమాంతర ఆలోచనా పద్ధతి పునరావృతం కావడం వలన గ్రంథకర్తకు గల ఉద్దేశమేమిటన్నది అర్థమౌతుంది. ముందున్న అప్పగింతలలో ఇలాంటి పలు విధాల సమానతలను మీరు పరిశోధించగలరు.

ఈ అప్పగింతలో, సులభతరమైన కవిత్వపాఠమును మీరు నేర్చుకోగలరు. కాని అంతకుముందు మీరు ఈ ప్రేరణాత్మక బైబిలు (IBS) అధ్యయనంలో కొనసాగించబోవు రెండు ప్రాముఖ్యమైన పరికరాలను మేము పరిచయం చేయాల్సి ఉంది. ఈ పరికరాలు ఏవనగా, సంక్షేపము మరియు వివరణ పటము.

# ప్రేరణాత్మక బైబిలు అధ్యయన విధానము

## ఒక బైబిలు భాగమును సంక్షేపము చేయుట

సాధారణ అభిప్రాయము (పద్ధతి)

ఒక పత్రికను సంక్షిప్తము చేయుట

మిగతా రూపముల సంక్షిప్తము

## ఒక బైబిలు భాగమును పటముగా చేయుట

సాధారణ అభిప్రాయము

పటము చేయు ఉదాహరణ

---

**I. సంక్షేపము చేయుట:** మూలపాఠ భాగమును అతి జాగ్రత్తగా పరిశోధించడమే సంక్షేపము యొక్క ఉద్దేశము. ఒక పాఠ్యభాగమును సంక్షేపపరచుటకు పలు మార్గాలు ఉన్నాయి. చూపించబడిన అభిప్రాయములకు అనుగుణంగా మూలపాఠమును విభాగించడమే దాని ఉద్దేశము, మూలపాఠము చెప్పినదానిని మరింత స్పష్టముగా అర్థము చేసికొనుటకు, అందులోని ప్రతి అభిప్రాయమును వేరు చేయాలి. ఈ శిక్షణలో (2) రెండు విధముల సంక్షేపమును మీ ఎదుట పెట్టుచున్నాము.

A. "సులభ" విధానములోని సంక్షేపము. ఈ విధానము బైబిలులోని ఏ పుస్తకమునకైనా ఉపయోగించవచ్చును.

B. "పత్రికల సంక్షేప" విధానము, ఈ విధానము దాదాపు అన్ని పత్రికలకు పనిని సరళము చేయును.

**A. సులభ విధాన సంక్షేపము :** ఈ విధానమును బైబిలులోని ఏ పుస్తకముకైనా ఉపయోగించవచ్చును. మీరు మూలపాఠమును మాములుగా చదువుకుంటూ అందులో చెప్పబడిన అభిప్రాయముల కొరకు చూడండి. ప్రతి ఆలోచన ఎక్కడ మొదలై ఎక్కడ ముగించబడుతోందని కనుగొనుటకు ప్రయత్నించండి.

మొదటిగా, మూలపాఠమును పలుమార్లు జాగ్రత్తగా చదువుము. తరువాత ముఖ్యమైన అభిప్రాయములకొరకు చూడడం ప్రారంభించండి. ప్రధాన అంశము కనుగొనాలి (మూలపాఠమంతటి యొక్క సామాన్య అభిప్రాయము) ఇవి సులభ విధాన సంక్షేపములోని రెండు మౌలిక మెట్లు (విధానములు)

మెట్టు 1 - మూలపాఠములోని ప్రధాన అంశము యొక్క క్లుప్తవర్ణన వ్రాయండి

మెట్టు 2 - మూలపాఠములోని ప్రతి విభాగములో ఉన్న వచనములలోని ముఖ్యమైన అభిప్రాయములన్నిటిని పట్టిక చేయుము.

**ప్రతిసారి వచనము నుండి వచనమునకు వరుసక్రమమును పాటించండి**

# (సులభవిధాన సంక్షేప ఉదాహరణలు)

**కీర్తన : 128**

అంశము : దేవునియందు భయభక్తులు కలిగియుండుట మంచిది.

| | | |
|---|---|---|
| I. | దేవునికి భయపడుటవలన కలుగు ఫలము | వ. 1-4 |
| II. | సంతోషకరమైన ఫలితములు | వ. 5-6 |

**ఎజ్రా**

అంశము : మందిర పునర్ నిర్మాణము

| | | |
|---|---|---|
| I. | జెరుబ్బాబెలు ఆధ్వర్యములో పునర్నిర్మాణము | అధ్యా. 1-6 |
| | A. చెరలోనివారి మొదటి రాక | అధ్యా. 1-2 |
| | B. మందిర పునర్‌నిర్మాణము | అధ్యా. 3-6 |
| II. | ఎజ్రా ఆధ్వర్యములో సంస్కరణ | అధ్యా. 7-10 |
| | A. చెరలోనివారి రెండవ రాక | అధ్యా. 7:1-8:32 |
| | B. "ప్రజలను పునర్‌నిర్మించు" సంస్కరణ | అధ్యా. 8:32-10:44 |

**B. సంక్షేపము :** దాదాపు పత్రికలన్నియు ఉత్తరము రూపములో వ్రాయబడినందున ఒక తర్కబద్ధమైన అనుక్రమమును కలిగియున్నవి. (హెబ్రి మరియు I యోహాను పత్రికలు తప్ప) పత్రికను మీరు చదువుచున్నప్పుడు "**ఉత్తరములోని పరిచయము**" కోసం చూడండి - మొదట్లో అభినందనలు (సాధారణముగా కృతజ్ఞతలు చెల్లించుట ద్వార వెంబడించును). ఇది చెప్పబడిన ఉద్దేశమును గూర్చి వెంబడించును, ముఖ్య ఉపదేశము మరియు ఒక ముగింపు.

1. **పరిచయము.** మూల పాఠములోని మొదటి కొన్ని వచనాలు పరిచయమును మరియు అభినందనలను కలిగియుండును. ఇవి తరచుగా "**కృతజ్ఞతలు**" తెలుపుచు కొనసాగును.

2. **వ్రాయబడిన ఉద్దేశము.** (ఈ పత్రిక ఎందుకు వ్రాయబడెను?) చాలా తరచుగా 1 నుండి 3 వచనాల వరకు వ్రాయబడిన ఉద్దెశమునుగూర్చి చెప్పబడియుండుట కనుగొందురు. ఇది సామాన్యముగా క్లుప్తంగా ఉండి పరిచయ వాక్కుల తరువాత వచ్చును (అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేసిన తరువాత). పత్రికకు ఇది కీలకమైనది గనుక ఈ సమాచారముకొరకై జాగ్రత్తగా చూడండి.

3. **ముఖ్య ఉపదేశము.** పత్రిక యొక్క కేంద్రము (హృదయం) ఇక్కడ దొరకును. పలువచనాల ద్వార వివిధ అభిప్రాయములు లేక ప్రస్తావములు అభివృద్ధి చెందడము మీరు కనుగొందురు. కొన్నిసార్లు ఒక అభిప్రాయము కొన్ని వచనములకె పరిమితమగును మరి కొన్నిసార్లు అది అధ్యాయమంతటిని (లేక కొన్ని అధ్యాయములను) పూర్తిచేయుచు వ్యక్తపరచును. గుర్తుంచుకొండి - బైబిలుకు వేరుగా అధ్యాయమును, వచనమును విభజించి తమ ముక్కలైన అభిప్రాయములు ఖచ్చితమైనవని భావించనవసరములేదు. అభిప్రాయములకొరకు చూడుము. ఉదాహరణకు, ఒక పత్రికలో వచనం 5-10 వరకు ప్రేమను గూర్చి మాట్లాడును, వచనం 11-16 తీర్పును గురించి మాట్లాడును లేదా ఆనందము, మొ॥

4. **ముగింపు.** మూలపాఠము ఎల్లప్పడు కొన్ని ముగింపు మాటలతో లేక, తలంపులతో ముగించబడుతుంది. కొన్ని సార్లు ఈ ముగింపు మాటలను మన సంఘాలలో ఆశీర్వచనపు మాటలుగా ఉపయోగించుచున్నాము.

**(పత్రిక సంక్షేప ఉదాహరణ)**

**తీతు పత్రిక**

| | | |
|---|---|---|
| I పరిచయం | అధ్యా. 1:1-4 | పౌలు తీతుకు వ్రాసెను |
| A. అధ్యా. 1:1-4 | అభివందనములు | |
| B. (ఏదీ లేదు) | కృతజ్ఞతలు | |
| II ఉద్దేశమును తెలియపరచుట (వ్రాయబడిన ఉద్దేశము) | అధ్యా. 1:5 | (రెండంచెలు) సంఘాలలో పరిచర్యను క్రమపరచుటకు మరియు పెద్దలను నియమించుటకు |
| III. ముఖ్య ఉపదేశము | అధ్యా. 1:6-3:14 | సంఘపెద్దలను నియమించి సంఘాలను క్రమపరచుట |
| మూడు ప్రధాన అభిప్రాయములు : | | |
| A. అధ్యా. 1:6-16 | పెద్దల అర్హతలు మరియు పని. | |
| B. అధ్యా. 2:1-3:11 | సంఘంలో క్రైస్తవ విధులు, మరియు హితబోధ (ఆరోగ్యకరమైన బోధ) | |
| C. అధ్యా. 3:12-14 | వ్యక్తిగత శ్రద్ధ. | |
| IV. ముగింపు | అధ్యా. 3:15 | |

**II. పటముగా వ్రాయుట :** మూలపాఠమును మొదటిగా సంక్లిప్తపరచిన తరువాత, దానిని పటముగా చేయుట ద్వారా విభజించుటకు మీరు సిద్ధపడుదురు. (మూల పాఠమును) పరిశీలన, - వివరణ, - ఆచరణ, (IBS) అను వ్యవస్త ద్వారా అది జాగ్రత్తగా గమనించుటకు పటము వాడవలెను. సంక్షేపములోని ప్రతి విభాగమును తీసుకొని, ప్రతి వచనమును గమనిస్తు, ప్రాముఖ్యమైన మాటలను, పదబంధములను, మరియు అభిప్రాయములను టిప్పణము చేసుకోవాలి. - మూలపాఠమంతటిని ఇలా చేయాలి.

## (ఇది ఎలా పనిచేస్తుందిన అని చూపుటకు ఈ క్రిందిది ఒక ఉదాహరణ)

## ఫిలిప్పీయులకు 1:1-6

| పరిశీలన (O)<br>మూలపాఠములోని వాస్తవాలను గుర్తించుము. ప్రాముఖ్యమైన మాటలను మరియు అభిప్రాయములను | వివరణ (I)<br>అర్థమును ఇక్కడ వివరించు | ఆచరణ (A)<br>సామాన్యమైన, మరియు నిర్ధిష్టమైన ఆచరణములను చేయుము |
|---|---|---|
| **1. వ. 1-2**<br>ఈ వచనాలే వున్నకానికిగల పరిచయము. | దాదాపు అన్ని పత్రికలు ఒక పరిచయమును కలిగియున్నవి. | గమనిక : నీవు నేర్చుకున్న వాటిని ఎలా ఆచరణలో పెట్టాలి అని ప్రయోగాత్మకంగా చూపుము.<br>- నీవు ఏం చేస్తావు?<br>- ఎలా నీవు చేస్తావు? |
| వ. 1, పౌలు మరియు తిమోతి. | పౌలు ఈ పత్రికను వ్రాసియున్నను తిమోతి పేరును కూడా చేర్చియున్నాడు. | నేను/మనము యేసుక్రీస్తు దాసులముగా అవ్వాలి, ఎలా?<br>1. ఒక దాసుని వైఖరిని అభివృద్ధి చేసుకో.<br>2. ఆదివారపు బడిలో ఉపదేశించుము<br>3. సంఘంలో స్వచ్ఛందంగా సహాయపడుము. |
| యేసుక్రీస్తు దాసుడను | తాను జీవించియున్నది యేసుకు సేవచేయుటకేనని పౌలు గుర్తించెను. | |
| క్రీస్తుయేసునందలి పరిశుద్ధులకు | పౌలు విశ్వాసులకు వ్రాస్తున్నాడు. ఒక ప్రతిమకు కాదుగాని పరిశుద్దులంటే క్రొత్తగా జన్మించినవారని భావం | యేసు నా జీవితంలో ఉన్నందున నేను పరిశుద్ధడను గనుక నేను పరిశుద్ధముగా, క్రీస్తువలె జీవిస్తాను. |
| వ. 2 కృపయు మరియు సమాధానమును | ఒకరినొకరు అభినందించుకొనుటకు ఉపయోగించే పదములు మరియు పౌలు పత్రికలలో తరచూవాడబడిన పౌలు గుర్తు.<br><br>కృప-దేవుని అనుగ్రహము. సమాధానము - మన హృదయములోని భయము మరియు చింతనుండి విడదల. | నా జీవితంలో దేవుని కృప మరియు సమాధానములున్నవి. నేను భయంతో జీవించాల్సిన అవసరంలేదు. ఆయన కృప మరియు సమాధానములు నా జీవితంలో ఉన్నవి. |

| | | |
|---|---|---|
| **2. అభిప్రాయము.** వ 3-6 ఇవి <u>ప్రతిక యొక్క ఉద్దేశమును</u> తెలుపుచున్న సంగ్రహ వచనములు<br><br>వ.4 ప్రార్థన మరియు సంతోషము. | పౌలు తన స్థితిగతులనుబట్టి కాదుగాని, తన జీవితంలోని క్రీస్తు పనినిబట్టి అతనికి గొప్ప సంతోషము ఉన్నది. | నా స్థితిగతుల నిమిత్తం లేకుండా నేను సంతోషించగలను, ఎందుకనగా క్రీస్తు నాలో పనిచేయుచున్నాడు. |

# అప్పగింత # 2 (Assignment)

1. మూలపాఠమును (కీర్తన 1) పలుమార్లు చదువుము.
2. సులభ సంక్షేప పద్ధతిని వినియోగించి మూల పాఠమును సంక్షేపపరచుము.
3. మీ సంక్షేపమును ఉపయోగించి మూలపాఠమును పటముగా చేయుము.

# కీర్తన 1

1. దుష్టుల ఆలోచనచొప్పన నడువక
పాపుల మార్గమున నిలువక
అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక

2. యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు
దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు.

3. అతడు నీటికాలువల యోరను నాటబడినదై
ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును
అతడు చేయునదంతయు సఫలమగును.

4. దుష్టులు ఆలాగున నుండక గాలి చెదరగొట్టు పొట్టువలె నుందురు.

5. కాబట్టి న్యాయవిమర్శలో దుష్టులును
నీతిమంతుల సభలో పాపులును నిలువరు.

6. నీతిమంతుల మార్గము యెహోవాకు తెలియును
దుష్టుల మార్గము నాశనమునకు నడుపును.

# కీర్తన 1

I. అంశము

II. సంక్షేపము

1. వ. ____________ ________________________________________________

2. వ. ____________ ________________________________________________

III. పటము

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

# పత్రిక

ఈ అప్పగింతపనిలో మీరు సంక్షేపము మరియు పటముల ప్రాథమిక పరికరాలను ఉపయోగించి ఒక పత్రికను అధ్యయనం చేయగలరు. (పేజి నెం.      )లోని సంక్షేపము మరియు పటములలోని మూలవస్తువులను గమనించవలెను.

# అప్పగింత #3

1. మూలపాఠమును (యూదా) పలుమార్లు చదువుము.

2. పత్రిక సంక్షేపములోని విధానమును ఉపయోగించి మూల పాఠమును సంక్షేపపరచుము (పేజి    లో సూచించిన విధముగా)

3. మూలపాఠమును పటముచేయుము (పేజి    లో సూచించిన రీతిగా)

# యూదా

1. యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, తండ్రియైన దేవునియందు ప్రేమింపబడి, యేసుక్రీస్తునందు భద్రము చేయబడి పిలువబడినవారికి శుభమని చెప్పి వ్రాయునది.
2. మీకు కనికరమును సమాధానమును ప్రేమయు విస్తరించునుగాక.
3. ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణనుగూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగల వాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను.
4. ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగపరచుచు, మన అద్వితీయనాధుడును ప్రభువునైన యేసుక్రీస్తును విసర్జించుచున్నారు; ఈ తీర్పు పొందుటకు వారు పూర్వమందే సూచింపబడినవారు.
5. ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగియున్నను, నేను మీకు జ్ఞాపకము చేయగోరుచున్నదేమనగా, ప్రభువు ఐగుప్తులోనుండి ప్రజలను రక్షించినను, వారిలో నమ్మకపోయినవారిని తరువాత నాశనముచేసెను.
6. మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాస స్థలములను విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెను.
7. ఆ ప్రకారముగానే సొదొమ గొమొఱ్ఱాలును వాటి చుట్టుపట్లనున్న పట్టణములును వీరివలెనే వ్యభిచారము చేయుచు, పర శరీరానుసారులైనందు నిత్యాగ్నిదండన అనుభవించుచు దృష్టాంతముగా ఉంచబడెను.
8. అటువలెనే వీరును కలలు కనుచు, శరీరమును అపవిత్రపరచుకొనుచు, ప్రభుత్వమును నిరాకరించుచు, మహాత్ములను దూషించుచు ఉన్నారు.
9. అయితే ప్రధానదూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషేయొక్క శరీరమునుగూర్చి తర్కించినప్పుడు, దూషించి తీర్పుతీర్చ తెగింపక-ప్రభువు నిన్ను గద్దించును గాక అనెను.
10. వీరైతే తాము గ్రహింపని విషయములునూగూర్చి దూషించువారై, వివేకశూన్యములగు మృగములవలె వేటిని స్వాభావికముగా ఎరుగుదురో వాటివలన తమ్మును తాము నాశనముచేసికొనుచున్నారు.

11. అయ్యో వారికి శ్రమ. వారు కయీను నడిచిన మార్గమున నడిచిరి, బహుమానము పొందవలెనని బిలాము నడిచిన తప్పత్రోవలో ఆతురముగా పరుగెత్తిరి, కోరహు చేసినట్టు తిరస్కారము చేసి నశించిరి.

12. వీరు నిర్భయముగా మీతో సుభోజనము చేయుచు, తమ్మునుతాము నిర్భయముగా పోషించుకొనుచు, మీ ప్రేమవిందులలో దొంగ మెట్టెలుగా ఉన్నారు. వీరు గాలిచేత ఇటు అటు కొట్టుకొనిపోవు నిర్జల మేఘములుగాను, కాయలు రాలి ఫలములు లేక, రెండు మారులు చచ్చి వేళ్లతో పెళ్లగింపబడిన చెట్లుగాను.

13. తమ అవమానమను నురుగు వెళ్లగ్రక్కువారై, సముద్రము యొక్క ప్రచండమైన అలలుగాను, మార్గము తప్పితిరుగు చుక్కలుగాను ఉన్నారు; వారికొరకు గాఢాంధకారము నిరంతరము భద్రము చెయబడియున్నది.

14. ఆదాము మొదలుకొని యేడవవాడైన హనోకు కూడ వీరిని గూర్చి ప్రవచించి యిట్లనెను.

15. ఇదిగో అందరికిని తీర్పు తీర్చుటకును, వారిలో భక్తిహీనులందరును భక్తిహీనముగా చేసిన వారి భక్తిహీనక్రియలన్నిటిని గూర్చియు, భక్తిహీనులైన పాపులు తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నిటినిగూర్చియు వారిని ఒప్పించుటకును, ప్రభువు తన వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెను.

16. వారు తమ దురాశలచొప్పన నడుచుచు, లాభము నిమిత్తము మనుష్యులను కొనియాడుచు,
సణుగువారును తమ గతినిగూర్చి నిందించు వారునైయున్నారు. వారి నోరు డంభమైన మాటలు
18. పలుకును.

17. అయితే ప్రియులారా, అంత్యకాలమునందు తమ భక్తిహీనమైన దురాశలచొప్పన నడుచు పరిహాసకులుందురని మన ప్రభువైన యేసుక్రీస్తు అపోస్తలులు పూర్వమందు మీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనుడి.

21 19. అట్టివారు ప్రకృతి సంబంధులును ఆత్మలేనివారునై యుండి భేదములు కలుగజేయుచున్నారు.

20. ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థనచేయుచు, నిత్యజీవార్థమైన మన ప్రభువగు యేసుక్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి.

22. సందేహపడు వారిమీద కనికరము చూపుడి.

23. అగ్నిలోనుండి లాగినట్లు కొందరిని రక్షించుడి, శరీర సంబంధమైన వారి అపవిత్రప్రవర్తనకు ఏమాత్రము నొప్పకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.

24. తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును
25. నిర్దోషులనుగా నిలువబెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా, మహిమయు మహత్త్వమును అధిపత్యమును అధికారమును యుగములకు పూర్వమును ఇప్పుడును సర్వయుగములును కలుగును గాక. ఆమేన్.

# యూదా అధ్యయనం

## I. సంక్షేపము

A. పరిచయం వ. ________

B. చెప్పబడిన ఉద్దేశము వ. ________

C. ప్రధాన ఉపదేశము వ. ________

1. ______________________ వ. ________

2. ______________________ వ. ________

D. ముగింపు వ. ________

## II. సంక్షేప పటము

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

# అప్పగింత #4

1. మూలపాఠమును (కీర్తన 139) పలుమార్లు చదువుము.

2. సులభవిధానమును ఉపయోగించి మూలపాఠమును సంక్షేపపరచుము.

3. మూలపాఠమును పటముగా చేయుము.

4. ఎలాంటి వాక్యనిర్మాణ పునరుక్తి ఉపయోగించబడినదో నిర్ధారించుము (ఒక రచనాభాగములో ఒకటికంటె ఎక్కువ వాక్యనిర్మాణ పునరుక్తి ఉండవచ్చు. (తరువాతి వివరణకు పేజి.           చూడుము)

# హెబ్రీకావ్యములు

**I. మార్గదర్శనము : మూలపాఠములోని అంతరార్ధమును గ్రహించుటకు హెబ్రీకావ్యములలోని వాక్యనిర్మాణ పునరుక్తిని ఉపయోగించుము.**

A. కావ్యము అలంకారభాషారూపముతో నిండియున్నది. అందుచేత, మనము రూపకాలంకార భాషకుగల అర్థమును గ్రహించుటకు నేర్చుకోవాలి.

B. హెబ్రీకావ్యములోని విశిష్టతకు గల గురుతు ఏదనగా, ఒక వరుసకు దాని తరువాతివరసకు అనుగుణముగా ఉండే అభిప్రాయమే, లేక ఒక విభాగానికి, తరువాతి విభాగానికిగల సమాంతరమే (సూ: సంక్షేప విభాగము)

C. హెబ్రీకావ్యములో ఎక్కువగా పునరావృత్తి (చెప్పినదానిని తిరిగి చెప్పడం) కనబడుతుంది. అందులోని అర్థమును గ్రహించుటకు ఇది ఎంతో తోడ్పడుతుంది.

**II. హెబ్రీకావ్యములో మౌలికమైన మూడు విధయుల సమాంతర ఆలోచనలు ఉన్నవి.**

A. **సమాంతరమైన పర్యాయ పదము** - ఒక అభిప్రాయమును రెండువసారి లేదా మూడవసారి ఒకే విధముగా వ్యక్తపరచుట

**ఉదాహరణ:** "ఓ ఆదా ఓ సిల్లా, నా పలుకు వినుడి లెమెకు భార్యలారా, నా మాట ఆలకించుడి" ఆదికాండము 4:23

"నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము" కీర్త 51:2

B. సంధానాత్మకమైన పర్యాయపదము - తనమూలాభిప్రాయమునకు కవి చేర్చును.

**ఉదాహరణ:** కీర్తన 1:1

వచనములోని ప్రతి పదబంధముకు అదనపు ఆలోచనను చేర్చును. దుష్టుల ఆలోచన చొప్పన నడవడం అనేది మొదటి మెట్టు; పాపులతో నిలుచుట అనేది నీచమైనది; మరియు అపహాసకులతో కూర్చుండుట ముగింపుగా కనబడుతుంది.

C. ప్రతి సిద్ధాంత (విరుద్ధ) పర్యాయపదము - ఒక అభిప్రాయమును మరొక అభిప్రాయముతో విభేదించుచున్నాడు.

**ఉదాహరణ:** "జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములు పలుకును. బుద్ధిహీనుల నోరు మూఢవాక్యములు కుమ్మరించును". సామెతలు 15:2

రెండవ పదబంధము సామాన్యముగా మొదటి పదబంధములోని సిద్ధాంతముకు వ్యతిరేకార్థము ఇచ్చును.

# కీర్తన 139

1. యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొని యున్నావు.

2. నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు.

3. నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొనియున్నావు.

4. యెహోవా, మాట నా నాలుకకు రాకమునుపే అది నీకు పూర్తిగా తెలిసియున్నది.

5. వెనుకను ముందును నీవు నన్ను ఆవరించియున్నావు నీ చేయి నామీద ఉంచియున్నావు.

6. ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు.

7. నీ ఆత్మయొద్ద నుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధి నుండి నేనెక్కడికి పారిపోవుదును?

8. నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు; నేను పాతళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు.

9. నేను వేకువ రెక్కలు కట్టుకొని సముద్ర దిగంతములలో నివసించినను

10. అక్కడను నీ చేయి నన్ను నడిపించును నీ కుడిచేయి నన్ను పట్టుకొనును.

11. అంధకారము నన్ను మరుగుచేయును నాకు కలుగు వెలుగు రాత్రివలె ఉండును అని నేననుకొనిన యెడల

12. చీకటియైనను నీకు చీకటి కాకపోవును రాత్రి పగటివలే నీకు వెలుగుగా ఉండును చీకటియు వెలుగును నీకు ఏకరీతిగా ఉన్నవి.

13. నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే.

14. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి, అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను నీ కార్యములు ఆశ్చర్యకరములు ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది.

15. నేను రహస్యమందు పుట్టిననాడు భూమియొక్క అగాధ స్థలములలో విచిత్రముగా నిర్మింపబడిననాడు నాకు కలిగిన యెముకలును నీకు మరుగై యుండలేదు.

16. నేను పిండమునైయుండగా నీ కన్నులు నన్ను చూచెను నియమింపబడిన దినములలో ఒకటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను.

17. దేవా, నీ తలంపులు నాకెంత ప్రియమైనవి వాటి మొత్తమెంత గొప్పది.

18. వాటిని లెక్కించెద ననుకొంటినా అవి యిసుక కంటెను లెక్కకు ఎక్కువైయున్నవి నేను మేల్కొంటినా యింకను నీయొద్దనే యుందును.

19. దేవా, నీవు భక్తిహీనులను నిశ్చయముగా సంహరించెదవు నరహంతకులారా, నా యొద్ద నుండి తొలగిపోవుడి.

20. వారు దురాలోచనతో నిన్ను గూర్చి పలుకుదురు. మోసపుచ్చుటకై నీ నామమునుబట్టి ప్రమాణము చేయుదురు.

21. యెహోవా, నిన్ను ద్వేషించువారిని నేనును ద్వేషించుచున్నాను గదా? నీ మీద లేచువారిని నేను అసహ్యించుకొనుచున్నాను గదా?

22. వారియందు నాకు పూర్ణద్వేషము కలదు. వారిని నాకు శత్రువులనుగా భావించుకొనుచున్నాను.

23. దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము; నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము.

24. నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము, నిత్యమార్గమున నన్ను నడిపింపుము.

# కీర్తన 139

**అంశము :** ____________________

**సమాంతరముల విధము :** ____________________

| సంక్షేపము | | | సమాంతరముల విధము |
|---|---|---|---|
| I. | ____________________ | వ. ______ | ____________________ |
| II. | ____________________ | వ. ______ | ____________________ |
| III. | ____________________ | వ. ______ | ____________________ |
| IV. | ____________________ | వ. ______ | ____________________ |
| V. | ____________________ | వ. ______ | ____________________ |
| VI. | ____________________ | వ. ______ | ____________________ |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

# అప్పగింత # 5

1. మూలపాఠమును (మార్కు 6:45-52) పలుమార్లు చదువుము.

2. సమాచారములను పటముగా చేయుము.

3. సాధ్యమైనన్ని పరిశీలన, వివరణ మరియు ఆచరణల ప్రశ్నలను అడగండి, తరువాత పాల్గొన్నవారు మూలపాఠముతో వరుసక్రమములో పనిచేయుటకు ఏ ప్రశ్నలైతే ఉత్తమముగా నుండునో వాటిని గమనించేందుకు ఒక్కసారి వెనక్కి వెళ్ళండి. మూలపాఠముగుండా ఒక మంచి పనిని చేయుటకుగాను, ప్రశ్నలను అడగడమనేది ఎంతో ప్రాముఖ్యం.

4. నీవు వారిని అడగబోతున్న వరుస క్రమంలోనే నీ ప్రశ్నలను వ్రాసుకొనుము. ప్రతి ప్రశ్న తర్వాత వాటిని ప. పరిశీలనకు, వి. వివరణకు, ఆ. ఆచరణకు గుర్తు చేయుము.

# ప్రేరణాత్మక ప్రశ్నలను పద్ధతిగా ఏర్పరచడం

ఎప్పుడైతే నీవు ప్రేరాణాత్మక ప్రశ్నలను వ్రాసుకోవడం నేర్చుకుంటావో, అప్పుడు నీవు ఒక నైపుణ్యమును నేర్చుకుంటున్నావన్నమాట. మిగతా కార్యకలాపాల రీతిగానే ప్రశ్నలను అభివృద్ధి చేసుకోవడమనే నీ నిపుణత మట్టము. ఇట్టి అభ్యాసము చేత వృద్ధిచెందుతుంది. ఇందులో పాఠ్యభాగమును సమగ్రంగానూ, పద్ధతిగాను అధ్యయనం చేయడమే మొదటి మెట్టు. నీ ప్రశ్నల ద్వారానేర్చుకుంటున్నవారు కూడా, నీవు దేన్ని కనుగొంటావో, దానిని వారు కూడా కనుగొంటారు. పైపై అధ్యయనం, పైపై పొరలలోని ప్రశ్నలను మరియు చర్చలను మాత్రమే చూపగలదు. సమగ్రమైన అధ్యయనం, పాల్గొన్నవారికి పాఠ్యభాగములోని బలమైన సత్యాలను గ్రహించే ప్రశ్నలను చూపుతుంది. దానివల్ల వారు దేవుని యొద్దకు, ఆయన మార్గాల యొద్దకు సాగిపోగలరు. ఇది జాగ్రత్తగానూ, సముచితముగాను చేసే అధ్యయన ఫలితముగా నుండును.

I. మొదటిగా నీ మనస్సులో నీతోనే నీవు అధ్యయనం చెయ్యాలి. "దేవుడు నాకు దేని నేర్పించాలనుకుంటున్నాడు?" తరువాత ఇతరుల/మనస్సు మనము "కలసి అధ్యయనం/ను/లో/ పెట్టుకొని చేయుట ద్వారా మన జీవితాలకు దేనిని సంపాదించుకొనగలము?"

II. మీరు అధ్యయనం ముగించిన తరువాత, మీ పటమును చూడండి, మీరు చేర్చదలచిన, ప్రత్యేకమైన గుర్తింపుగల అంశములను గుర్తు చేసుకొండి.

III. ప్రశ్నలను పద్ధతిగా ఏర్పరచడము

మీ ప్రశ్నలు, పాఠ్యభాగములోని ముఖ్యమైన ఆలోచనాధారకు మీ విద్యార్థి గుంపును నడిపించేవిగా ఉండాలి. అప్పడే వారు అందులోని ప్రధాన అంశాలను తెలుసుకొని వాటిని తమ జీవితాలకు అన్వయించుకోగలరు. మీరు పనిచేస్తున్న (నేర్పుచున్న) గుంపు వ్యక్తులు ఏ కోవకు చెందేవారో మీరు గుర్తుంచుకోవడము కూడా ముఖ్యమే. క్రొత్తగా విశ్వసించినవారు, ఎక్కువగా పరిణతి చెందినవారు, యువకులు, వృద్ధులు, మొ॥ ఒక గుంపువారికి నీవు చేస్తున్న వివరమైన విశ్లేషణాలగుండా వెళ్లాల్సిన అవసరం ఉండకపోవచ్చు. నీ ప్రశ్నలు వారికి కొన్ని మౌలిక నిర్మాణాన్ని మొ॥ మాత్రమే తెలియచేయగలవు. అవి నీవు ప్రాథమిక అధ్యయన సిద్ధపాటుకొరకు వెలికి తీసినవి.

A. "సర్వే" (అవలోకన) ప్రశ్నలతో ప్రారంభించు, ఇవి వారికి పాఠ్యభాగము బాగుగా పరిచయమగుటకు దోహదం చేస్తాయి. (ఎవరు అందులో ఉన్నారు? వారెక్కడ ఉన్నారు? వారేమి చేస్తున్నారు? మొ॥)

B. నీ ప్రశ్నల ద్వారా, పాఠ్యభాగములోని మొదటి నుండి చివరివరకు వరుసక్రమంలో వారిని తీసుకెళ్ళు. వారు విభాగము నుండి విభాగముగా అధ్యయనం చేయాలని నీవు ఆశించవచ్చును. వారు అలా కొనసాగుతుండగా ప్రతి వాక్యసముదాయాల మధ్యలో ఉన్న సంబంధాలను చూడవలెనని ప్రేరేపించాలి.

C. నీవు అడగాలనుకుంటావు ;

**పరిశీలన (వాస్తవ) ప్రశ్నలు**

**వివరణ (అర్థముగల) ప్రశ్నలు**

**ఆచరణ (క్రియాశీలత) ప్రశ్నలు**

## పరిశీలన ప్రశ్నలు

- అక్కడ ఏమున్నదో పరిశీలించుటకు నీగుంపును తీసుకురా.
- వివిధ రీతులుగా వారు, ఎవరు, ఏమిటి, ఎప్పడు, ఎక్కడ, అని గమనించుటకు నడిపించు.
- కొన్ని దృశ్యాలను, కొందరు వ్యక్తులను వారు వర్ణించ వచ్చును.

- తమంతట తామే ఆ దృశ్యంలోకి వెళ్ళుటకు సహాయం చెయ్యాలి.

  ఉదా: ఒక సంఘటననుగాని, ఒక సంభాషణనుగాని తిరిగి అనుభవించునట్లు అనగా మొదటి శతాబ్ధపు ఎఫెసు ప్రజల స్థానంలో తమ్మును పెట్టుకొని, అపో॥ పౌలు నుండి పత్రికను పొందినట్లు ఊహించుటకు, వారికి సహాయం చేయ్యుము.

- నీవు కనుగొన్న కొన్ని ఆకారములను చూడునట్లు వారిని నడిపించు: "వాటి మధ్యలో నున్న బేధములేమిటి.....?"

## 2. వివరణ ప్రశ్నలు

- ప్రధానమైన సత్యాలను కనుగొనునట్టు, నీ గుంపువారు విశ్లేషించి, "ఎందుకు?" అని అడుగునట్లు నడిపించు
- వారు కొన్ని కీలక పదములకు, వాక్యసముదాయాలకు నిర్వచనము చెప్పగలగాలి.
- కొన్ని నిర్మాణాల వెనుక నున్న కారణాలను వారు చూడగలుగుటకు సహాయం చేయుము. (నీ పటములోని వివరణ భాగము నుండి, నీ పనిపై ఆధారపడిన కొన్ని ప్రశ్నలను అడుగు, ఈ పద్ధతిద్వారా వారిని వాక్యసముదాయాల మధ్య నున్న సంబంధాలను చూసేందుకు నడిపించే ఓ మార్గమిది.)
- వారు ఒక ముఖ్యమైన సత్యాన్ని కనుగొన్నప్పడు, నీ ప్రశ్నలు వారికి సహాయం చేసి, ఆ సత్యమును గూర్చి ఆలోచింప చేయాలి.

## 3. ఆచరణ ప్రశ్నలు

- ఇవి గుంపువారిని ఆలోచింపచేసి ప్రణాళికను వారి మనోవైఖరిని, బాంధవ్యాలను మార్చుకొని వారి జీవితాలకు అన్వయించుకునేట్లు చేస్తాయి.
- ఆచరణ ప్రశ్నలు ప్రధాన అంశాల అర్థాల నుండి సహజంగా ప్రవహించి రావాలి. ఒక సంక్లిష్ట అంశమును స్పష్టం చేసిన పిమ్మట అవి కనబడాలి. పాఠ్యభాగములో అనేక ప్రశ్నలు ఉండుటకంటే పాఠమంతటిలోను చదరిపోయి ఎక్కువ ప్రభావం కలిగించే కొన్ని ఆచరణ ప్రశ్నలుండటం ఉత్తమము, అని గుర్తుంచుకోవాలి.

# మార్కు 6:45-52

45. ఆయన జనసమూహమును పంపివేయునంతలో, దోనె ఎక్కి అద్దరినున్న బేత్సయిదాకు ముందుగా వెళ్ళుడని ఆయన తన శిష్యులను వెంటనె బలవంతము చేసెను.

46. ఆయన వారిని వీడుకొలిపి, ప్రార్థనచేయుటకు కొండకు వెళ్లెను.

47. సాయంకాలమైనప్పుడు ఆ దోనె సముద్రము మధ్య ఉండెను. ఆయన ఒంటరిగా మెట్ట నుండెను.

48. అప్పుడు వారికి గాలి ఎదురైనందున, దోనె నడిపించుటలో వారు మిక్కిలి కష్టపడుచుండగా ఆయన చూచి, రాత్రి ఇంచుమించు నాలుగవ జామున సముద్రము మీద నడుచుచు వారియొద్దకు వచ్చి, వారిని దాటిపోవలెనని యుండెను.

49. ఆయన సముద్రముమీద నడుచుట వారు చూచి, భూతమని తలంచి కేకలు వేసిరి.

50. అందరు ఆయనను చూచి తొందరపడగా, వెంటనే ఆయన వారిని పలుకరించి/ధైర్యము/ తెచ్చుకొనుడి; నేనే భయపడకుడని చెప్పెను.

51. తరువాత ఆయన దోనె యెక్కి వారియొద్దకు వచ్చినప్పుడు గాలి అణగెను; అందుకు వారు తమలో తాము మిక్కిలి విభ్రాంతి నొందిరి.

52. అయినను వారి హృదయము కఠినమాయెను గనుక వారు రొట్టెలను గూర్చిన సంగతి గ్రహింపలేదు.

# ప్రేరణాత్మక ప్రశ్నల రేఖా చిత్రమును ఏర్పరచుట

పూర్తిచేసిన పటము నుండి పనిచేయుట, ప్రతి వరుస నుండి ప్రశ్నలను వృద్ధి చేసికొనుట. నిజానికి ఈ పనియే నీ ప్రశ్నలకు “జవాబులు”. మరొక మాటలో, నీవు రాసే ప్రశ్నలు / వరుసలలోని సమాచారముతో సరిపోల్చబడాలి.

| “ప” పరిశీలన | “వి” వివరణ | “ఆ” ఆచరణ |
|---|---|---|
| అభిప్రాయం # 1<br>వ. 1 - పరిశీలన<br>- పరిశీలన<br>- పరిశీలన<br>వ. 2 - పరిశీలన<br>- పరిశీలన<br>అభిప్రాయం # 2<br>వ. 3 - పరిశీలన<br>మొదలగు,. | ఇక్కడ పరిశీలన యొక్క వివరణ<br>- వివరణ<br>- వివరణ | ఆచరణ పని ఇక్కడ. నేనేమి చేయాలి? నేను దాని ఎలా చేయాలి? (నిర్దిష్టమైన ఉదాహరణలు ఇవ్వుము) |

నీ “ప” వరుసలో నుండి పరిశీలన ప్రశ్నలను, నీ “వి” వరుసలో నుండి వివరణ ప్రశ్నలను, మరియు “ఆ” వరుసలో నుండి ఆచరణ ప్రశ్నలను సిద్ధపరచుకో.

<u>ప్రశ్న కొసమెరుపు :</u>

వరుస క్రమంలో (1,2,3 మొ॥) మీ పటముతోనూ మరియు మూల పాఠముతోనూ పని చేసి, మీ ప్రశ్నల పట్టిక చేయాలి.

ప్రజలు, మూలపాఠము నుండి జవాబులు తెలుసుకునే విధంగా, ప్రశ్నలు సులభంగా స్పష్టంగా ఉండాలి.

మూల పాఠమును స్పష్టముగా అర్థము చేసుకునే విధంగా, ప్రశ్నలు చర్చను పుట్టించ గలగాలి.

ప్రశ్నలు ఒకదాని వెంట మరొకటి “ధారగా” ప్రవహించేటట్లు తర్కబద్ధంగా ఉండాలి.

ప్రశ్నలు మూలపాఠము నుండి జవాబులు చెప్పగలిగేలా ఉండాలి. (నీ స్వంత ప్రశ్నలకు నీవే స్వయంగా జవాబు చెప్పగలగాలి)

ప్రతి ప్రశ్న నిజముగా “ప”, “వి”, లేక “ఆ”, గా ఉండాలి. (5 పాఠమును చూడండి)

(ప్రత్యేకమైన చిత్తు కాగితము)

ప్రశ్నల పట్టిక (మూలపాఠము నుండి సిద్ధపరచిన పటము నుండి తీసుకున్నది)

వ# సంక్షేపము/పటము యొక్క మొదటి అభిప్రాయము

ప. 1. పరిశీలనప్రశ్న (ఎవరున్నారు?) వారు ఏం చేస్తున్నారు? మొ॥)

ప. 2. పరిశీలన ప్రశ్న (వారున్న స్థలము పది.

ప. 3. సర్వేప్రశ్నలు (ఏమి జరిగెను?)

(కొన్ని పరిశీలన ప్రశ్నలను అడిగిన తరువాత ఒకటి లేక రెండు వివరణ ప్రశ్నలను అడగండి)

వి. 4. వివరణప్రశ్న (యేసు ఎందుకు చెప్పెను...?)

వి. 5. వివరణప్రశ్న (అలా చెప్పడంలో పొలు అభిప్రాయం ఏమిటి...?)

(కొన్ని పరిశీలన మరియు వివరణ ప్రశ్నలను అడిగిన తర్వాత ఒకటి లేక రెండు ఆచరణ ప్రశ్నలు అడగడం మంచిది. ఆచరణ ప్రశ్నలు వెనుకటి పరిశీలన మరియు వివరణ ప్రశ్నల ముగింపునుండి తీసుకొనినవిగా ఉండాలి).

ఆ. 6. ఆచరణప్రశ్న (జవాబులు కొన్ని క్రియాశీలత లేక చర్యల పట్టికను కలిగి ఉండాలి. యేసువలె ఉండుటకు నేనేమి చేయగలను?)

ఆ. 7. ఆచరణప్రశ్న (నేను ఏ చర్య తీసుకొనగలను)

(మూలపాఠమంతటి పటము నుండి మీ పనిని కొనసాగించండి, అభిప్రాయమునుండి అభిప్రాయమునకు, వచనమునుండి వచనము వరకు.)

# మార్కు 6 : 45-52

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

# మార్కు 6 : 45-52

______ 1. ______________________________
______ 2. ______________________________
______ 3. ______________________________
______ 4. ______________________________
______ 5. ______________________________
______ 6. ______________________________
______ 7. ______________________________
______ 8. ______________________________
______ 9. ______________________________
______ 10. ______________________________
______ 11. ______________________________
______ 12. ______________________________
______ 13. ______________________________
______ 14. ______________________________
______ 15. ______________________________
______ 16. ______________________________
______ 17. ______________________________
______ 18. ______________________________
______ 19. ______________________________
______ 20. ______________________________
______ 21. ______________________________
______ 22. ______________________________
______ 23. ______________________________
______ 24. ______________________________
______ 25. ______________________________

# అప్పగింత # 6

1. పలుమార్లు మూలపాఠమును (మార్కు 4:1-20) చదువుము.
2. సులభ సంక్షేపమును ఉపయోగించి మూలపాఠమును సంక్షేపపరచుము.
3. ఉపమానములో నొక్కి చెప్పబడిన ప్రధాన అంశమును కనిపెట్టుము.
4. మీ సంక్షేపమును వివరించునప్పుడు మూలపాఠములోని వివరణను (ఉన్నయెడల) ఉపయోగించుటకు జాగ్రత్త కలిగి యుండుము.
5. మీ సొంత పరిశీలన వివరణ మరియు ఆచరణల ప్రశ్నలను పద్దతిగా ఏర్పరచండి.

# ఉపమానములు

ఉపమానమనగా ఒక చిన్న కథ, ఒక ఆత్మీయ సత్యమును సూచించుటకు అనుదిన జీవితములోని ప్రాయోగికమైన లేదా భౌతికమైన ఉదాహరణలను ఉపయోగించి ఒక చిన్న కథను చెప్పడమే ఉపమానమని చెప్పవచ్చును. యేసు తరచుగా ఉపమానముల ద్వారా బోధించినందున ఈ ప్రత్యేకమైన రచనా విధానమును అర్థముచేసికొనుటకు మనకు సంక్లిష్ఠముగా నుండును. యేసు ఉపమానములద్వార బోధించినప్పడు అక్కడ ఒక అధనపు ఉద్దేశముండెను స్పందించని వారినుండి సత్యమును మరుగుపరచి, అదే సమయములో స్పందించేవారికి ఆ సత్యమును సులభము చేయుటమే ఆయన ఉద్దేశము.

చారిత్రాత్మక సంభవాలను దృష్ఠాంతములుగా ఉపయోగించినప్పటికి ఒక నిర్దిష్ఠమైన సత్యమును బోధించుటకు ఒక ఉపమానమును ఓ ప్రత్యేకమైన కథగా రూపించడం జరిగిందని గుర్తించాలి. నిర్వచన రీతిగా ఒక ఉపమానము ఓ చారిత్రాత్మక సంభవముగా ఉండకపోయినను నిజ జీవితానికి అది దగ్గరగా ఉంటుంది.

## ఉపమానములను అర్థముచేసికొనుటకు అవసరమైన నాలుగు మౌలిక మార్గదర్శక సూచనలు

### 1. <u>దగ్గరి సంధర్బముతో ఆరంభించు:</u>

a) కథ చెప్పబడిన సందర్భము ఏమిటి? (లూకా 15:1-2)

b) ఉపమాన అర్థము యొక్క వివరణ ఏమిటి? (లూకా 15:7 & 10, మత్తయి 24:44, 25:13)

## 2. నొక్కి చెప్పబడిన దానిలోని ప్రధాన అంశమును గుర్తించు :

ఉపమానానికి ముందు, మరియు తర్వాత గల పాఠ్యభాగములోని సందర్భమును చూడుము

a) లూకా 15 : 4         ఒక తప్పిపోయిన గొర్రె

b) లూకా 15 : 8-10         ఒక తప్పిపోయిన నాణెం

## 3. సంబంధములేని వివరాలను గుర్తించు :

సత్యమును బోధించుటకు ఉద్దేశించక చెప్పబడిన వివరాలు (లూకా 17 :7-9)

a) లూకా 15 : 4         99. సురక్షితమైన గొర్రెలు

b) లూకా 15 : 8         9. సురక్షితమైన నాణేలు

## 4. సంబంధముగల వివరాలను గుర్తించు :

ఏదో ఒక సత్యమును బోధించుటకు ఉద్దేశించబడిన వివరాలు, ప్రధాన అంశములో మరికొన్ని అదనపు విషయాలను కలిగియుంటాయి. (తప్పిపోయిన కుమారుడు - తప్పిపోయెను కాని ఇప్పుడు దొరికెను)

# మార్కు 4 : 1-20

1. ఆయన సముద్రతీరమున మరల బోధింప నారంభింపగా, బహుజనులాయన యొద్దకు కూడివచ్చియున్నందున ఆయన సముద్రములో ఒక దోనెయెక్కి కూర్చుండెను. జనులందరు సముద్రతీరమున నేలమీద నుండిరి.

2. ఆయన ఉపమానరీతిగా చాలా సంగతులు వారికి బోధించుచు తన బోధలో వారితో ఇట్లనెను.

3. వినుడి; ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలువెళ్లెను.

4. వాడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవప్రక్కను పడెను. పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసెను.

5. కొన్ని చాల మన్నులేని రాతినేలను పడెను; అక్కడ మన్ను లోతుగా ఉండనందున అవి వెంటనే మొలిచెను గాని

6. సూర్యుడు ఉదయింపగానే అవి మాడి, వేరులేనందున ఎండిపోయెను.

7. కొన్ని ముండ్లపొదలలో పడెను; ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచివేసెను గనుక అవి ఫలింపలేదు.

8. కొన్ని మంచినేలను పడెను; అవి మొలిచి పెరిగి పైరై ముప్పదంతలుగాను అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించెను.

9. వినుటకు చెవులుగలవాడు వినునుగాక అని చెప్పెను.

10. ఆయన ఒంటరిగా ఉన్నప్పుడు పండ్రెండుమంది శిష్యులతో కూడ ఆయనచుట్టు ఉండినవారు ఆ ఉపమానమును గూర్చి ఆయన నడిగిరి.

11. అందుకాయన - దేవుని రాజ్యమర్మము (తెలిసికొనుట) మీకు అనుగ్రహింపబడియున్నది గాని

12. వెలుపలనుండువారు ఒకవేళ దేవునివైపు **తిరిగి పాపక్షమాపణ పొందుదురని, వారు చూచుటకైతే చూచియు కనుగొనకను, వినుటకైతే వినియు గ్రహింపకయు నుండుటకును** అన్నియు ఉపమానరీతిగా వారికి బోధింపబడుచున్నవని వారితో చెప్పెను.

13. మరియు ఈ ఉపమానము మీకు తెలియలేదా? అలాగైతే ఉపమానములన్నియు మీకేలాగు తెలియుననెను.

14. విత్తువాడు వాక్యము విత్తుచున్నాడు.

15. త్రోవప్రక్క నుండువారెవరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్యమెత్తికొనిపోవును.

16. అటువలె రాతినేలను విత్తబడిన వారెవరనగా, వాక్యము విని సంతోషముగా అంగీకరించువారు.

17. అయితే వారిలో వేరులేనందున, కొంతకాలమువారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను, కలుగగానే వారు అభ్యంతరపడుదురు.

18. ఇతరులు ముండ్లపొదలలో విత్తబడినవారు;

19. వీరు వాక్యము విందురు గాని ఐహిక విచారములును, ధనమోసమును మరి ఇతరమైన అపేక్షలును లోపల చొచ్చి, వాక్యమును అణచివేయుటవలన అది నిష్ఫలమగును.

20. మంచి నేలను విత్తబడినవారెవరనగా, వాక్యము విని, దానిని అంగీకరించి ముప్పదంతలుగాను అరువదంతలుగాను, నూరంతలుగాను ఫలించువారని చెప్పెను.

# విత్తువాని గూర్చిన ఉపమానము - మార్కు 4:1-20

I. ఉపమాన సంక్షేపము

A. ______________________________ వ. ______

B. ______________________________ వ. ______

C. ______________________________ వ. ______

D. ______________________________ వ. ______

II. నొక్కి చెప్పబడిన ముఖ్య అంశము ఏమిటి? ______________________________

III. ఉపమాన పటము

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

## ఉపమానమునకు ఉధాహరణ ప్రశ్నలు :

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

5. ______________________________

6. ______________________________

7. ______________________________

8. ______________________________

9. ______________________________

10. ______________________________

11. ______________________________

12. ______________________________

13. ______________________________

14. ______________________________

15. ______________________________

16. ______________________________

17. ______________________________

18. ______________________________

19. ______________________________

20 ______________________________

21. ______________________________

22. ______________________________

23. ______________________________

24. ______________________________

25. ______________________________

26. ______________________________

27. ______________________________

28. ______________________________

29. ______________________________

30. ______________________________

31. ______________________________

# అప్పగింత పని # 7

1. మూలపాఠమును (యెషయా 1:1-31) పలుమార్లు చదవండి.
2. మూలపాఠమును సంక్షేపము చయుట. (సులభమైన సంక్షేపము వాడండి)
3. సంక్షేపములోని ప్రతి అభిప్రాయమునందలి ప్రవచన విధానములను ప్రత్యేకపరచుట.
4. ప్రవచనములోని ప్రధాన అంశమును కనిపెట్టుట.
5. నీ సంక్షేపమును ఉపయోగించి మూలపాటమును పటము చేయుట.
6. మూలపాటమును వివరించుటకు నీవు ఉపయోగించే ప్రసంగ సంక్షేపమును రూపొందించు. మొదటి అభిప్రాయమును తీసికొని వచనము నుండి వచనమును అభివృద్ధిచేయుము. మొదటి అభిప్రాయము నుండి ప్రారంభించి ఆ అభిప్రాయమును పూర్తిచేయునట్లు ప్రతి వచనమును వివరించుము. మూలపాఠములో నీవు పరిశీలించిన, వివరించిన, మరియు ఆచరించిన కీలక పదాలను, వాక్య సముదాయాలను వివరించ వచ్చును. దాని తరువాత ఉన్న అభిప్రాయమునకు సాగి దానిని అభివృద్ధి పరచాలి. దాని అభిప్రాయమును వ్యక్తపరచుటకు దృష్టాంతములను కథలను గూర్చి ఆలోచించుటకు ప్రయత్నించుము.

# ప్రవచనము

ప్రవచనమును లేఖనాలలో ఆదికాండము నుండి ప్రకటన వరకు కనుగొనవచ్చును.

- మొత్తము పాత నిబంధనలోని 23, 210 వచనాలలో 6,641 వచనాలు (దాదాపుగా 28% శాతం) ప్రవచనాత్మక సంగతులతో నిండియున్నవి.
- మొత్తము 7,914 క్రొత్త నిబంధన వచనాలలో, 1,711 వచనాలు (దాదాపుగా 21% శాతం) ప్రవచనాత్మక సంగతులతో నిండియున్నవి.
- మొత్తము బైబిలు అంతటిలో ఉన్న 31124 వచనాలలో, 8,352 వచనాలు (దాదాపు 27% శాతం) ప్రవచనాత్మక సంగతులతో నిండియున్నవి.

లేఖనాలలో అధికప్రమాణములో కనబడుచున్న ప్రవచనాత్మక సంగతులు, ఏదో ఒక ప్రాముఖ్యమైన సంగతిని సూచిస్తూ దేవుడు దానిని ప్రవచనము ద్వారా తెలియచేస్తున్నాడు అన్న వాస్తవం తెలియపరస్తూ ఉన్నాయి.

## I. తాను నేర్చుకుంటున్న ప్రవచనము ఏవిధమైనది అని గుర్తించడమే ఒక బైబిలు విధ్యార్థికి మొదటి మెట్టు.

### రెండు రకముల ప్రవచనములు ఉన్నవి

A. **ప్రవచనాత్మకము** - జరుగుబోవు వాటిని ముందుగా చెప్పడం. మరియు

B. **భోధనాత్మకము** - నైతిక విలువలను గూర్చి లేదా దైవజ్ఞానశాస్త్ర సత్యాలను గూర్చి వ్యవహరించేది. కొన్ని ప్రవచనాలు పై రెండు విధములను కలిగియున్నవి. జెకర్యా 1:1-15. ఇది భోధనాత్మకము, కాని దాని తరువాతి దర్శనము ప్రవచనాత్మకము - 1:16-21. జెకర్యాలోని అధ్యాయము-7 బోధనాత్మకము కాని దాని ముందు, తరువాతి విభాగాలు ప్రవచనాత్మకము. మిగతా ప్రవచనమంతా, దాదాపు ప్రవచనాత్మకమైనదే.

## II. ప్రవచనాత్మక ప్రవచనముతో వ్యవహరించుటకు కొన్ని మార్గదర్శకములు :

A. **అక్షరార్థ భాష,** పాఠ్యభాగములను దాని సామాన్య, సులభ, నేరుగానున్న అర్థమునే తీసుకోవాలి. నిర్బంధమైన కారణాలు ఉంటేనే వేరే విధంగా తీసుకోవాలి.

ప్రవచనాత్మక పాఠ్యభాగమును అక్షరార్థముగా తీసుకోవాలి. కొన్ని బలమైన కారణాలు ఉంటేనే ఆ భాగమును అలంకారరూపముగా అర్థము చేసుకోవాలి. ప్రతిసారి, నేరుగానున్న సామాన్యమైన అర్థము కొరకే చూడాలి. ఆ భాగము ఏమి చెబుతున్నదో, అదే దాని అర్థము.

B. **అలంకార భాష,** అలంకార రూప పాఠ్యభాగమును గుర్తించుటకు నేర్చుకో. అయితే భాషలోని సాధారణమైన నియమములను అనుసరించి, ఏది అక్షరార్థము ఏది అక్షరార్థము కాదు అని వేరు చేయాలి.

1. కొన్నిటిని నేరుగా అలంకార రూపముగానే తీసుకోవాల్సి వుంటుంది. ఉదాహరణకు యోవేలు 2:31 చంద్రుడు రక్తవర్ణమగును; యెషయా 11:1. మానవునిలో నుండి చిగురించడం. జకర్యా 4:7 పర్వతము తొలగిపోయెను.

2. ఈ దృష్టాంతములను మనము "రూపకాలంకారభాష" అని అంటాము. ఉదా. దానియేలుగ్రంథములో మనము చూస్తున్నట్టు. రెక్కలుగల సింహము, నాలుగు రెక్కలుగల ఒక చిరుతపులి, మొ॥.

3. ఆరూపము దేనిని సూచిస్తున్నదని వివేచింపడమే మన లక్ష్యం. ఎందుకనగా అలంకారరూపముతో చూపబడినది, చరిత్రలో అక్షరార్థముగా నెరవేరుతుంది. ఉదాహరణలు : దానియేలు 7:17 - నాలుగు జీవులు, భూలోకము నుండి రాబోవుతున్న నలుగురు రాజులను చూపుతున్నది. యోహాను2:19 - దేవాలయమును గూర్చి క్రీస్తు చెప్పిన ప్రవచనాత్మక మాటలు. "ఈ దేవాలయము పడగొట్టుడి, మూడు రోజులలో నేను దానిని లేపుదును" తన శరీరమను దేవాలయమును గూర్చి క్రీస్తు వివరించెను.

## C. ఒక హెచ్చరిక మాట :

ఒక ప్రవచన భాగములోని ప్రవచనము ఏరకమైనదో నిర్ధారించడము కష్టము.

ఉదాహరణ : ఆమోసు 9:13-15. ఈ భాగమును అలంకారరూపముగా తీసుకోవాలనుటకుగల సూచన ఒకటున్నది. అయితే ఒక ప్రవచనాత్మకమైనదానిని అక్షరార్ధముగా అర్థము చేసుకోవాలన్న తలంపుతోనే ప్రారంభించాలి. ఏది ఏమైన ప్రవచనాత్మకమైన భాగములో ఎక్కువ భాగము నిజానికి అలంకారరూపములోనున్నను, మనము అక్షరార్థ మరియు అలంకారరూపముల మధ్యనున్న బేధమును తెలుసుకొనడానికి నేర్చుకోవాలి.

D. ప్రవచనము భూత, వర్తమాన, భవిష్యత్తులను కలిగియుంటుంది. చాలాసార్లు ప్రవచనము వరుసక్రమమును అనుసరించి యుండకపోవచ్చు. పాఠ్యభాగము ఒక అభిప్రాయము నుండి మరొక దానివైపు లేదా ఒక కాలము నుండి మరొక కాలమునకు దాటిపోయి ఉండవచ్చు.

# యెషయా 1:1-31

1. ఉజ్జియా, యోతాము ఆహాజు హిజ్కియాయను యూదారాజుల దినములలో యూదాను గూర్చియు యెరుషలేమును గూర్చియు ఆమోజు కుమారుడగు యెషయాకు కలిగిన దర్శనము.

2. యెహోవా మాటలాడుచున్నాడు ఆకాశమా, ఆలకించుము; భూమి చెవియొగ్గుము; - నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని వారు నా మీద తిరుగబడియున్నారు.

3. ఎద్దు తన కామందును ఎరుగును గాడిద సొంతవాని దొడ్డి తెలిసికొనును. ఇశ్రాయేలుకు తెలివిలేదు నా జనులు యోచింపరు.

4. పాపిష్ఠి జనమా దోషభరితమైన ప్రజలారా, దుష్టసంతానమా, చెరుపుచేయు పిల్లలారా, మీకు శ్రమ. వారు యెహోవాను విసర్జించియున్నారు. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుని దూషింతురు. ఆయనను విడిచి తొలిగిపోయి యున్నారు.

5. నిత్యము తిరుగుబాటు చేయుచు మీరేల ఇంకను కొట్టబడుదురు? ప్రతివాడు నడినెత్తిని వ్యాధి గలిగి యున్నాడు. ప్రతివాని గుండె బలహీనమయ్యెను.

6. అరకాలు మొదలుకొని తలవరకు స్వస్థత కొంచెమైనను లేదు. ఎక్కడ చూచినను గాయములు దెబ్బలు, పచ్చి పుండ్లు, అవి పిండబడలేదు, కట్టబడలేదు, తైలముతో మెత్తన చేయబడలేదు.

7. మీ దేశము పాడైపోయెను, మీ పట్టణములు అగ్నిచేత కాలిపోయెను మీ యెదుటనే అన్యులు మీ భూమిని తినివేయుచున్నారు. అన్యులకు తటస్థించు నాశనమువలె అది పాడైపోయెను.

8. ద్రాక్షతోటలోని గుడిసెవలెను దోసపాదులలోని పాకవలెను ముట్టడివేయబడిన పట్టణమువలెను సీయోను కుమార్తె విడువబడియున్నది.

9. సైన్యములకధిపతియగు యెహోవా బహు కొద్దిపాటి శేషము మనకు నిలుపనియెడల మనము సొదొమవలె నుందుము గొమొఱ్ఱాతో సమానముగా ఉందుము.

10. సొదొమ న్యాయాధిపతులారా, యెహోవామాట ఆలకించుడి. గొమొఱ్ఱా జనులారా, మన దేవుని ఉపదేశమునకు చెవియొగ్గుడి.

11. యెహోవా సెలవిచ్చిన మాట ఇదే - విస్తారమైన మీ బలులు నాకేల? దహనబలులగు పొట్టేళ్లును బాగుగా మేపిన దూడల క్రొవ్వును నాకు వెక్కసమాయెను. కోడెల రక్తమందైనను నాకిష్టములేదు.

12. నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే నా ఆవరణములను త్రొక్కుటకు మిమ్మును రమ్మన్నవాడెవడు?

13. మీ నైవేద్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము దాని నికను తేకుడి. అమావాస్యయు విశ్రాంతి దినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి. పాపలగుంపు కూడిన ఉత్సవసమాజమును నే నోర్చజాలను.

14. మీ అమావాస్య ఉత్సవములును నియామక కాలములును నాకు హేయములు అవి నాకు బాధకరములు వాటిని సహింపలేక విసికియున్నాను.

15. మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును మీరు బహుగా ప్రార్థనచేసినను నేను వినను మీ చేతులు రక్తముతో నిండియున్నవి.

16. మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని తొలగింపుడి.

17. కీడుచేయుట మానుడి మేలుచేయ నేర్చుకొనుడి. న్యాయము జాగ్రత్తగా విచారించుడి, హింసించబడువానిని విడిపించుడి, తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి. విధవరాలి పక్షముగా వాదించుడి.

18. యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు. రండి మన వివాదము తీర్చుకొందము మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును. కెంపువలె ఎర్రనివైనను అవి గొర్రెబొచ్చువలె తెల్లనివగును.

19. మీరు సమ్మతించి నా మాట వినినయెడల మీరు భూమియొక్క మంచి పదార్థములను అనుభవింతురు.

20. సమ్మతింపక తిరుగబడిన యెడల నిశ్చయముగా మీరు ఖడ్గము పాలగుదురు. యెహోవా యీలాగుననే సెలవిచ్చియున్నాడు.

21. అయ్యో, నమ్మకమైన నగరము వేశ్య ఆయెనే! అది న్యాయముతో నిండియుండెను; నీతి దానిలో నివసించెను, ఇప్పుడైతే నరహంతకులు దానిలో కాపురమున్నారు.

22. నీ వెండి మష్టాయెను, నీ ద్రాక్షారసము నీళ్లతో కలిసి చెడిపోయెను.

23. నీ అధికారులు ద్రోహులు దొంగల సహవాసులు వారందరు లంచము కోరుదురు. బహుమానముల కొరకు కనిపెట్టుదురు, తండ్రిలేనివారిపక్షమున న్యాయము తీర్చరు, విధవరాండ్ర వ్యాజ్యెము విచారించరు.

24. కావున ప్రభువును ఇశ్రాయేలు యొక్క బలిష్ఠుడును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగున అనుకొనుచున్నాడు - ఆహ, నా శత్రువులనుగూర్చి నేనికను ఆయాసపడను నా విరోధులమీద నేను పగ తీర్చుకొందును.

25. నా హస్తము నీమీద పెట్టి క్షారము వేసి నీ మష్టును నిర్మలము చేసి నీలో కలిపిన తగరమంతయు తీసివేసెదను.

26. మొదటనుండినట్లు నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను ఆదిలో నుండినట్లు నీకు ఆలోచనకర్తలను మరల నియమించెదను. అప్పుడు నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును.

27. సీయోనుకు న్యాయముచేతను తిరిగి వచ్చిన దాని నివాసులకు నీతిచేతను విమోచనము కలుగును.

28. అతిక్రమము చేయువారును పాపులును నిశ్శేషముగా నాశనమగుదురు యెహోవాను విసర్జించువారు లయమగుదురు.

29. మీరు ఇచ్చయించిన మస్తకివృక్షమునుగూర్చి మీ ముఖములు ఎర్రబారును.

30. మీరు ఆకులువాడు మస్తకివృక్షమువలెను నీరులేని తోటవలెను అగుదురు.

31. బలవంతులు నారపీచువలెనుందురు, వారి పని అగ్నికణమువలె నుండును. ఆర్పువాడెవడును లేక వారును వారి పనియు బొత్తిగా కాలిపోవును.

# ఉదాహరణ

## వివరణాత్మక ప్రసంగ సంక్షేపము

### (కీర్తన 1 ఒక ఉదాహరణగా ఉపయోగించి)

**పరిచయము** - నీ శ్రోతల దృష్టిని ఆకర్శించుటకు మరియు నీ ప్రసంగానికి దిశానిర్దేశమును తెచ్చుటకు.

1) మూలపాఠమును గూర్చిన సంక్షిప్త నేపథ్యాన్ని చెప్పాలి. సమయాన్ని, కేటాయించి, మొ॥

2) మూలపాఠములోని అంశాన్ని ప్రస్తుతకాల పరిస్థితులకు/జీవితాలకు అన్వయించు విధంగా ఏదైనా ఒక దృష్టాంతమును చెప్పి ప్రారంభించాలి.

**ఉదాహరణ :** ఇది ఒక బోధనాత్మక కీర్తన, రెండు రకాల జీవిత మార్గాలను గూర్చి అనామకుడైన కీర్తనకారుడు వ్రాశాడు... మనము ఎన్నుకునేందుకు స్పష్ఠముగా ఈ రెండు మార్గాలను ఉంచి, ఆనందాన్నిచ్చే మార్గాన్ని మనం ఎన్నుకునేట్లు చూపియున్నాడు.. మొ॥

**ముఖ్యభాగము :** (Body) - ప్రసంగానికిగల "గుండె" నీ మూలపాఠములోని సంక్షేపముపై ఆధారపడి యుండి,... "ముఖ్యమైన అభిప్రాయాలు" ఉపయోగించి, (మూలపాఠములోని సంక్షేప విభాగము) నీ ప్రధాన అంశాలను చేసుకోవాలి. నీ పరిశీలన మరియు వివరణల పటము నుండి తీసుకున్న ముఖ్యమైన అభిప్రాయాలను నొక్కిచెప్పడానికి కావలసిన "ముఖ్యాంశాలను" ప్రతి విభాగములోని ఒకటి లేక రెండు వచనాలనుండి తీసుకుని చెప్పాలి. ఉదాహరణలను మరియు దృష్టాంతములను ఉపయోగించి, ప్రధాన అంశాన్ని నీవు చెప్పదలచుకున్నదానికి వర్తింపచేసేందుకుగాను దానిని స్పష్టీకరించుము. క్రిందనున్న ఉదాహరణను చూడుము. (కీర్తన 1. జవాబు పత్రమును చూడు)

I. **ధన్యుడు** - వ 1-3, ఈ వచనాలలో దైవభక్తిగల ఒక మనుష్యుని గూర్చిన వర్ణన మనం చూస్తున్నాము. (అతడు ఏమిటి, అతడు ఏమి చేస్తాడు, అతడు ఏమౌతాడు) వ.1లో అతడు "ధన్యుడు" ఎవడైతే నిజమైన ఆనందమును అనుభవిస్తాడో (అంతరంగ, ఆత్మీయమార్గము) వాడు. "నడువక... నిలువక... కూర్చుండక...." దుష్టుల సహవాసము నుండి దూరముగా ఉంటాడు. (హెబ్రీ సమాంతరమునకు ఒక ఖచ్చితమైన దృష్టాంతము) అందుకు బదులుగా "దేవుని వాక్యమందు ఆనందించుచూ" "నీటి కాలువల ఓరను నాటబడిన చెట్టువలెనుంటాడు" దేవుడు తన ప్రజలకు అనుగ్రహించే పోషణ, మరియు అభివృద్ధి. అనువాటికి దృశ్యరూపమును ఇచ్చుచున్నది.

**II. దుష్టుడు** - వ. 4-6 "దుష్టులు ఆలాగునుండక" … వ.4 లో దైవభక్తి లేని వ్యక్తి వర్ణన చూపబడింది. దేవుని ధర్మశాస్త్రములో వారు ఆనందించరు. నీతిమంతులైతే ఫలించే విలువైన చెట్టువలెనుందురు. దుష్టులు గాలికి ఎగిరే పోయె పొట్టులా ఉన్నారు. దేవుని లెక్కల్లో ఏ విధమైన విలువలేనివారు. వ.5-6 లో దైవభక్తిలేనివారి గతినిగూర్చి మరియు ఉత్తమమైన భవిష్యత్తు నీతిమంతులకొరకు దాచబడియుండడాన్ని గూర్చి తెలియజేయడమైది.

**ముగింపు :** ఇక్కడ మన ప్రసంగాన్ని ముగింపునకు తీసుకురావాలి, ఇంతవరకు పంచుకున్న, మరియు నేర్చుకున్న వాటిని ఆచరణలో ఎలా పెట్టాలి అని చెబుతూ, ముఖ్యాంశమునంతటిని కేంద్రీకరించి, ఒక ఉదాహరణగాని, దృష్టాంతమునుగాని ఉపయోగించి, సామాన్యమైన ఆచరణను ఉపదేశిస్తూ ముగించాలి.

**ఉదాహరణ :** దేవుని వాక్యం కొరకు మనము ఒక తపనను కలిగియుందుము గాక, నీతిమంతుడు పొందే ఆశీర్వాదములన్నికూడా, దేవుని వెదికేటట్లు మనల్ని ప్రోత్సహించి, నశించిపోతున్నవారితో ఆయన వాక్యాన్ని పంచుకునేట్టు చేయునుగాక!....మొ॥

**గమనిక :** ముఖ్యాంశములన్నీ లేక ముఖ్య అభిప్రాయములన్నీ, వచనంలోని, ముఖ్యాంశములు, ఉదాహరణలు, దృష్టాంతములు వీటన్నిటిని ప్రధాన అంశానికి అన్వయించి, దానిని నొక్కిచెబుతూ, అర్థంచేసుకోవడానికి సులువు పరచాలి.

# యెషయా 1

**అంశము :** ______________________________

సంక్షేపము

సమాంతరముల విధము

| | | | |
|---|---|---|---|
| I. | ____________ | వ. ____ | ____________ |
| II. | ____________ | వ. ____ | ____________ |
| III. | ____________ | వ. ____ | ____________ |
| IV. | ____________ | వ. ____ | ____________ |
| V. | ____________ | వ. ____ | ____________ |
| VI. | ____________ | వ. ____ | ____________ |
| VII. | ____________ | వ. ____ | ____________ |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

# యెషయా 1

## ప్రసంగ సంక్షేప ఉదాహరణ

I. పరిచయము - మూల పాఠమును గూర్చిన నేపధ్యముతో ప్రారంభించుట మంచిది. అంతేగాక, మూలపాఠము యొక్క సమగ్ర అంశమును వ్యక్తపరచుము, బహుషా దానిని ఈనాటి స్థితిగతులకు, లేక ఉదాహరణకు అన్వయించుము.

II. ఇశ్రాయేలుకు విరోధముగా నేరారోపణ - (వ. 1-6) బోధనాశాస్త్ర విభాగము.

ముఖ్య అభిప్రాయము : ఒక జనాంగపు తిరుగుబాటు (ఇశ్రాయేలు)

(పరిశీలన) (వివరణ) (ఆచరణ)

వ.1 యెషయా ఎవరు, వ్రాయబడినకాలము, ప్రవచనము ఎవరిని ఉద్దేశించి చెపెను.

వ.2 ఆలకించుము, చెవియొగ్గుము - దేవుడు మాట్లాడే సమయంలో ప్రతివారూ వినాల్సి ఉంది - నేను/మనము దేవుడు చెప్పేది వినాల్సి ఉంది.
పిల్లలను పెంచి గొప్పవారిగా చేసితిని
నా మీద తిరుగబడియున్నారు

వ.3 ఎద్దు -
గాడిద
ఇశ్రాయేలుకు తెలియదు -

వ.4 పాపిష్టి జనాంగము -
దోషభరితమైనది -
చెరుపు చేయు పిల్లలు -
ప్రభువును విసర్జించియున్నారు -

వ.5 తిరుగుబాటులో కొనసాగుతున్నారు -
నడునెత్తియంతా వ్యాధిచేత నిండినది -

వ.6 అరకాలు మొదలుకొని తలవరకు -
గాయములు, దెబ్బలు మరియు పచ్చిపుండ్లు -

> **గమనిక :** ఈ వచనములను, కీలకపదాలను మరియు పదబంధములన్నిటిని ప్రతి విభాగములోని ముఖ్య అభిప్రాయాలతో జతపరచాలి. ఈ విధముగా, ప్రతి విభాగములోని మూలపాఠమును ప్రధాన మూలపాఠము యొక్క ఓ భాగముగా చూడవచ్చును, మరియు ప్రతి విభాగములోని ముఖ్య అభిప్రాయమును బలపరచుటకు పరిశీలనలన్నియు సహాయపడును.

**IV.** మతపరమైన భాహ్య రూపము - (వ. 10-15) నీతిబోధనా విభాగము
ముఖ్య అభిప్రాయము : ఈ ప్రజలు మతభక్తి కలిగి నడుచుకొనుచున్నారు, కాని తమ హృదయముతో ఆరాధించుటలేదు.

వ.10 సొదమ న్యాయాధిపతులు - (వివరణ) - (ఆచరణ)
గొమొర్రా జనులు -

వ.11 విస్తారమైన బలులు -
నాకు వెక్కసమాయెను -

వ.12 నా ఆవరణములను త్రొక్కుటకు -
మిమ్మును రమ్మన్నవాడెవడు

వ.13 వ్యర్థమైన నైవేద్యము -

వ.14 మీ అమవాస్య ఉత్సవములు నాకు హేయములు -

వ.15 ప్రార్థనలో మీ చేతులు చాపునప్పడు

**V.** మారుమనస్సుకొరకు పిలుపు - (వ:16-20) నీతిబోధనాత్మక మరియు ప్రవచనాత్మకవిభాగము ముఖ్య అభిప్రాయము : దుర్మార్గత నుండి మళ్ళుకొనుడి.
వ. 16-20 కీలక పదాలు లేక పదబంధములు - వివరించు - ఆచరణకు అన్వయించు : మనము ఏమి చేతుము మరియు దానిని మనము ఎలా చేతుము?

**VI.** వేశ్య యొక్క పరిస్థితి - (వ. 21-23) నీతిబోధన విభాగము.
ముఖ్య అభిప్రాయము : నీతిన్యాయముల నుండి తొలగిపోయెను.
వ. 21-23 కీలక పదాలు లేదా పదబంధములు - వివరించు సత్యమును ఎలా "ఆచరణలో పెట్టాలో" చూపుము

**VII** న్యాయతీర్పు మరియు పునరుద్ధరణ - (వ. 24-31) ప్రవచనాత్మక విభాగము,

ముఖ్య అభిప్రాయము : దేవుడు విమోచనాత్మక ఉద్దేశముతోనే తీర్పుకు గురి చేయును.
వ. 24-31 కీలక పదాలు లేక పదబంధములు - వివరించు - ఆచరణకు అన్వయించు.

**VIII** ముగింపు మరియు చివరి ఆచరణ వ్రాయుము - నీ అంశము ఎంతో ప్రభావితమైనదని సూచించుటకు కథలనుగాని, లేదా వ్యక్తిగత అనుభవాలనుగాని ఉపయోగించుము.

**ఉధాహరణ :** "దేవుని వాక్యము కొరకు మనము అపేక్ష గలిగి యుందుము గాక, నీతిమంతుడు పొందే ఆశీర్వాదములు మనలను ప్రోత్సహించి, నశించుచున్నవారితో ఆయన వాక్యమును పంచుకొందుము గాక, మొ॥

**సూచన :** ప్రతి ప్రధాన అభిప్రాయములు లేదా అంశములు, వచనాల "ముఖ్యాంశాలు", ఉదాహరణలు మరియు దృష్టాంతములు ప్రధాన అంశముతో సంబంధము కలిగి ఉండాలి. - వాటిని నొక్కి చెబుతూ అర్థము చేసుకొనుటకు సులభము చేయాలి.

# ఐచ్ఛిక అప్పగింత పని

# ఐచ్ఛిక అప్పగింత పని # 1

1. మూలపాఠమును (యోహాను 13:1-20) పలుమార్లు చదవండి.

2. పేజి 48లోని ప్రేరణాత్మక ప్రశ్నలకు జవాబు ఇవ్వండి.

## యోహాను 13 : 1-20

1. తాను ఈ లోకమునుండి తండ్రి యొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు పస్కాపండుగకు ముందే యెరిగినవాడై, లోకములోనున్న తనవారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను.

2. వారు భోజనముచేయుచుండగా ఆయనను అప్పగింపవలెనని సీమోను కుమారుడగు ఇస్కరియెూతు యూదా హృదయములో అపవాది ఇంతకుముందు ఆలోచన పుట్టించియుండెను గనుక।

3. తండ్రి తనచేతికి సమస్తము అప్పగించెననియు, తాను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్లవలసియున్నదనియు యేసు ఎరిగి

4. భోజనపంక్తిలోనుండి లేచి తన పైవస్త్రము అవతల పెట్టివేసి, యొకతువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను.

5. అంతట పళ్లెములో నీళ్లు పోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను.

6. ఇట్లు చేయుచు ఆయన సీమోనుపేతురు నొద్దకు వచ్చినప్పుడు అతడు ప్రభువా, నీవు నా పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను.

7. అందుకు యేసు - నేను చేయుచున్నది ఇప్పుడు నీకు తెలియదుగాని యిక మీదట తెలిసికొందువని అతనితో చెప్పగా।

8. పేతురు - నీవెన్నడును నా పాదములు కడుగరాదని ఆయనతో అనెను. అందుకు యేసు - నేను నిన్ను కడగనియెడల నాతో నీకు పాలు లేదనెను.

9. సీమోను పేతురు - ప్రభువా, నా పాదములు గాక నా చేతులు నా తలకూడ కడుగుమని ఆయనతో చెప్పెను.

10. యేసు అతని చూచి - స్నానముచేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొన నక్కరలేదు, అతడు కేవలము పవిత్రుడాయెను. మీరును పవిత్రులు కాని మీలో అందరు పవిత్రులు కారనెను.

11. తన్ను అప్పగించువానిని ఎరిగెను గనుక - మీలో అందరు పవిత్రులు కారని ఆయన చెప్పెను.

12. వారి పాదములు కడిగి తన పైవస్త్రము వేసికొనిన తరువాత ఆయన మరల కూర్చుండి-నేను మీకు చేసిన పని మీకు తెలిసినదా?

13. బోధకుడనియు ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు; నేను బోధకుడను ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే.

14. కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగినయెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే.

15. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.

16. దాసుడు తన యజమానునికంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపినవానికంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

17. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసినయెడల ధన్యులగుదురు.

18. మిమ్మునందరిని గూర్చి నేను చెప్పలేదు; నేను ఏర్పరచుకొనినవారిని ఎరుగుదును గాని - నాతో కూడా భోజనముచేయువాడు నాకు విరోధముగా తన మడమ యెత్తెను.

19. అను లేఖనము నెరవేరుటకై యీలాగు జరుగును. జరిగినప్పుడు నేనే ఆయనని మీరు నమ్మునట్లు అది జరుగక మునుపు మీతో చెప్పుచున్నాను.

20. నేనెవని పంపుదునో వాని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనువాడగును; నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనువాడగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను.

# ప్రేరణాత్మక ప్రశ్నలు

ప. 1. కథలో కనబడుచున్న ప్రజలు ఎవరు?

ప. 2. ఏ సంభవం జరగనైయుండెను?

వి. 3. పస్కాపండుగ అంటే ఏమిటి?

ప. 4. పాఠ్యభాగములోని సంభవాలను నీ స్వంత మాటలలో వర్ణించు.

ప. 5. వ.1లో చెప్పబడినట్లు తన గురించి యేసుకు ఏమి తెలుసు?

వి. 6. యేసు తన శిష్యులను ఎంతగా ప్రేమించెను?

వి. 7. ఈ ప్రేమలో ఇస్కరియోతు యూదా కూడా ఇమిడియున్నాడా?

వి. 8. తనను అప్పగించనైయున్న ఒకడిని యేసు ఎలా ప్రేమించగలిగాడు?

ప. 9. వ.3 లో యేసు తనను గూర్చి ఎరిగియున్న వాస్తవాలను పట్టిక చేయుము?

వి. 10. శిష్యుల పాదములను యేసు ఎందుకు కడిగెను?

వి. 11. సాదారణంగా కాళ్ళు కడిగేపని ఎవరిది?

ప. 12. కాళ్ళు కడిగే విషయంలో యేసుకు పేతురు చూపిన ప్రతిక్రియ ఏమిటి?

వి. 13. యేసు తనకాళ్ళు కడుగరాదని పేతురు ఎందుకనుకొనెను.

ప. 14. వ.9 లోని యేసు జవాబుకు పేతురు ప్రతిక్రియ ఏమిటి?

వి. 15. వ.10 లోని యేసు ఉద్దేశమును వివరించుము.

అ. 16. వ.12 లోని యేసు ప్రశ్నకు నీవు ఏమని జవాబిస్తావు?

వి. 17. మనము ఒకరి కాళ్ళు ఒకరు కడగాలని యేసు ఎందుకు చెప్పెను?

వి. 18. వ.16 లో యేసు తాను చెప్పినదాని ఉద్దేశమేమిటి?

వి. 19. సంగతులను ఎరిగిన మాత్రమున ఎందుకు సరిపోదు. (వ.17 చూడుము)

వి. 20. వ.18లో ఎవరిని గూర్చి యేసు మాట్లాడుచున్నాడు?

వి. 21. వ.20 దయచేసి వివరించుము.

అ. 22a ఈ సందేశములోని ముఖ్య ఉపదేశమును ఆచరణకు అన్వయించుము.

అ. 22b సామాన్యమైన ఆచరణ ఏమైయుండును?

అ. 22c నీవు చేయగలిగిన నిర్దిష్టమైనదేమిటి?

ప 1. ______________________________

ప 2. ______________________________

వి 3. ______________________________

ప 4. ______________________________

ప 5. ______________________________

వి 6. ______________________________

వి 7. ______________________________

వి 8. ______________________________

ప 9. ______________________________

వి 10. ______________________________

వి 11. ______________________________

ప 12. ______________________________

వి 13. ______________________________

ప 14. ______________________________

వి 15. ______________________________

ఆ 16. ______________________________

వి 17. ______________________________

వి 18. ______________________________

వి 19. ______________________________

వి 20 ______________________________

వి 21. ______________________________

ఆ 22a. ______________________________

ఆ 22b. ______________________________

ఆ 22c. ______________________________

# ఐచ్ఛిక అప్పగింత పని # 2

1. మూలపాఠమును (ఫిలేమోను) పలుమార్లు చదవండి.

2. పత్రిక సంక్షేప విధానమును ఉపయోగించి మూలపాఠమును సంక్షేపము చేయుము. (పేజి 22 లోని దృష్టాంతము ప్రకారము)

3. మూలపాఠమును పటముగా చేయుము (పేజి 23 లోని దృష్టాంతము ప్రకారము)

# ఫిలేమోను

1. క్రీస్తుయేసు ఖైదీయైన పౌలును, సహోదరుడైన తిమోతియును మా ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోనుకును

2. మన సహోదరియైన అప్ఫియకును, తోడి యోధుడైన అర్ఖిప్పనకును, నీ యింట ఉన్న సంఘమునకును శుభమని చెప్పి వ్రాయునది.

3. మన తండ్రియైన దేవునినుండియు ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపయు సమాధానమును మీకు కలుగునుగాక.

4. నీ ప్రేమనుగూర్చియు, ప్రభువైన యేసు ఎడలను సమస్తపరిశుద్ధుల యెడలను నీకు కలిగియున్న
| విశ్వాసమును గూర్చియు నేను విని నా ప్రార్థనలయందు నీ నిమిత్తము విజ్ఞాపనముచేయుచు,
6. క్రీస్తునుబట్టి మీయందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై నీవు అనుభవపూర్వకముగా ఎరుగుటవలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలయునని వేడుకొనుచున్నాను.

7. సహోదరుడా, పరిశుద్ధుల హృదయములు నీ మూలముగా విశ్రాంతి పొందినందున నీ ప్రేమనుబట్టి నాకు విశేషమైన ఆనందమును ఆదరణయు కలిగెను.

8. కావున యుక్తమైనదానిని గూర్చి నీ కాజ్ఞాపించుటకు క్రీస్తునందు నాకు బహు ధైర్యము కలిగియున్నను, వృద్ధుడను

10. ఇప్పుడు క్రీస్తుయేసు ఖైదీనైయున్న పౌలను నేను ప్రేమనుబట్టి వేడుకొనుట మరి మంచిదనుకొని, నా బంధకములలో నేను కనిన నా కుమారుడగు ఒనేసిము కోసరము నిన్ను వేడుకొనుచున్నాను.

11. అతడు మునుపు నీకు నిష్ప్రయోజనమ్మైనవాడే గాని యిప్పుడు నీకును నాకును ప్రయోజనకరమైన వాడాయెను.

12. నా ప్రాణమువంటివాడైన అతనిని నీయొద్దకు తిరిగి పంపియున్నాను.

13. నేను సువార్తకొరకు బంధకములో ఉండగా నీకు ప్రతిగా అతడు నాకు పరిచారము చేయు నిమిత్తము నాయొద్ద అతనినుంచుకొనవలెనని యుంటిని గాని

14. నీ ఉపకారము బలవంతముచేతనైనట్టు కాక స్వేచ్ఛాపూర్వకమైనదిగా ఉండవలెనని, నీ సమ్మతి లేక యేమియు చేయుటకు నాకిష్టము లేదు.

15. అతడిక మీదట దాసుడుగా ఉండక దాసునికంటె ఎక్కువవాడుగాను, ప్రియ సహోదరుడుగాను, విశేషముగా నాకును, శరీర విషయమును ప్రభువు విషయమును మరి విశేశముగా నీకును నీయొద్ద ఎల్లప్పడు ఉండుటకే కాబోలు అతడు కొద్దికాలము నిన్ను ఎడబాసియుండెను.

17. కాబట్టి నీవు నన్ను నీతో పాలివానిగా ఎంచినయెడల నన్ను చేర్చుకొన్నట్లు అతనిని చేర్చుకొనుము.

18. అతడు నీకు ఏ నష్టమైనను కలుగజేసినయెడలను, నీకు ఏమైన ఋణమున్నయెడలను, అది నా లెక్కలో చేర్చుము.

19. పౌలను నేను నా స్వహస్తముతో ఈ మాటవ్రాయుచున్నాను అది నేనే తీర్తును. అయినను నీ ఆత్మ విషయములో నీవే నాకు ఋణపడియున్నావని నేను చెప్పనేల?

20. అవును సహోదరుడా ప్రభువునందు నీవలన నాకు ఆనందము కలుగనిమ్ము, క్రీస్తునందు నా హృదయమునకు విశ్రాంతి కలుగజేయుము.

21. నేను చెప్పినదానికంటె నీవు ఎక్కువగా చేతువని యెరిగి నా మాట విందువని నమ్మి నీకు వ్రాయుచున్నాను.

22. అంతే కాదు, నీ ప్రార్థనల మూలముగా నేను నీకు అనుగ్రహింపబడుదునని నిరీక్షించుచున్నాను గనుక నా నిమిత్తము బస సిద్ధము చేయుము.

23. క్రీస్తుయేసునందు నాతోడి ఖైదీయైన ఎపఫ్రా, నా జతపనివారైన మార్కు, అరిస్తార్కు, దేమా, లూకా వందనములు చెప్పచున్నారు.

25. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మకు తోడైయుండును గాక. ఆమేన్.

సంక్షేపము

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | అచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

# ఐచ్ఛిక అప్పగింత పని # 3

1. మూలపాఠమును (యెషయా 55) పలుమార్లు చదవండి.

2. మూలపాఠమును సంక్షేపము చేయుము (సులభ సంక్షేపమును ఉపయోగించు)

3. సంక్షేపములోని ప్రతి అభిప్రాయములోని ప్రవచన విధములను వేరుపరచుము.

4. ప్రవచనములోని ముఖ్య అంశాన్ని కనుగొనుము.

5. మీ సంక్షేపమును ఉపయోగించి మూలపాఠమును పటము చేయుము.

6. మూలపాఠమును వివరించుటకు నీ ప్రసంగ సంక్షేపమును రూపించుకొనుము. మొదటి అభిప్రాయముతో ప్రతి రచనమును అభివృద్ధి చేయాలి, మొదటి అభిప్రాయమును చెబుతూ, అంశమంతా ఇమిడియుండునట్లు ప్రతి రచనమును వివరించాలి. మూలపాఠములో నీవు పరిశీలించి, వివరించి, ఆచరణలో పెట్టిన, కీలకమైన పదాలను, వాక్యసముదాయాలను వివరించవచ్చును. తరువాత అదే విధముగా తరువాతి అభిప్రాయమునకు వెళ్లి అభివృద్ధి చేయాలి. అభిప్రాయమును వ్యక్తపరచుటకు కథలను, దృష్టాంతములను గూర్చి ఆలోచించుటకు ప్రయత్నించాలి. (పేజి 45లోని ఉదాహరణను చూడుము)

## యెషయా 55

1. దప్పిగొనినవారలారా, నీళ్ల యొద్దకు రండి రూకలు లేని వారలారా, మీరూ వచ్చి కొని భోజనము చేయుడి. రండి రూకలు లేకపోయినను ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి.

2. ఆహారము కానిదాని కొరకు మీరేల రూకలిచ్చెదరు? సంతుష్టి కలుగజేయనిదానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు? నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి మీ ప్రాణము సారమైనదానియందు సుఖింపనియ్యుడి.

3. చెవియొగ్గి నా యొద్దకు రండి మీరు వినినయెడల మీరు బ్రతుకుదురు. నేను మీతో నిత్యనిబంధన చేసెదను. దావీదునకు చూపిన శాశ్వత కృపను మీకు చూపుదును.

4. ఇదిగో జనములకు సాక్షిగా అతని నియమించితిని జనములకు రాజుగాను అధిపతిగాను అతని నియమించితిని.

5. నీ వెరుగని జనులను నీవు పిలిచెదవు నిన్నెరుగని జనులు యెహోవా నిన్ను మహిమపరచగా చూచి నీ దేవుడైన యెహోవాను బట్టి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి నీయొద్దకు పరుగెత్తి వచ్చెదరు.

6. యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి. ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి.

7. భక్తిహీనులు తమ మార్గమును విడువలెను దుష్టులు తమ తలంపులను మానవలెను వారు యెహోవావైపు తిరిగిన యెడల ఆయన వారియందు జాలిపడును. వారు మన దేవునివైపు తిరిగినయెడల ఆయన బహుగా క్షమించును.

8. నా తలంపులు మీ తలంపులవంటివి కావు మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ఇదే యెహోవా వాక్కు.

9. ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.

10. వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో అలాగే నా నోటనుండి వచ్చు వచనమును ఉండును.

11. నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును.

12. మీరు సంతోషముగా బయలువెళ్లుదురు; సమాధానము పొంది తోడుకొనిపోబడుదురు, మీ యెదుట పర్వతములును మెట్టలును సంగీతనాదము చేయును. పొలములోని చెట్లన్నియు చప్పట్లు కొట్టును.

13. ముండ్లచెట్లకు బదులుగా దేవదారు వృక్షములు మొలుచును దురదగొండిచెట్లకు బదులుగా గొంజివృక్షములు ఎదుగును. అది యెహోవాకు ఖ్యాతిగాను ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపక సూచనగాను ఉండును.

సంక్షేపము

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |


| పరిశీలన | వివరణ | ఆచరణ |
|---|---|---|
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

| పరిశీలన | వివరణ | ఆచరణ |
| --- | --- | --- |
| | | |

# అనుబంధం (పరశేషిక)

# APPENDIX




# ఒక బైబిలు అధ్యయనం ఎలా ప్రారంభించాలి మరియు నడిపించాలి

బైబిలు అధ్యయనం ప్రారంభించడం అనేది నాయకునికి మరియు పాలుగొనేవారికి ఒక సమృద్ధికరమైన అనుభవముగా ఉంటుంది. ఇంతకుముందు నీవు ఇలాంటి గుంపును నడిపించనట్లయితే, చిన్న ప్రమాణములో మొదలుపెట్టి నెమ్మదిగా ఆ గుంపును కట్టాలి. మొదట్లో కొన్ని పాఠాలు మాత్రమే అనగా మాసములో ఒక్కవారం చొప్పున తరగతులను నిర్వహించాలి. ఇలా చేయుట ద్వార నీవు నేర్చుకోవడానికి మెరుగుపరుచుకోవడానికి సాధ్యం అవుతుంది. సుదీర్ఘమైన అధ్యయనం నీవు మొదలుపడితే, దానిని నీవు అభివృద్ధి చేసుకునే అంతలో పాల్గొనేవారు ఆసక్తి కోల్పోయి విరమించుకునే అవకాశం ఉంది, ఇది నిరుత్సాహానికి నడిపించవచ్చు.

## నేను ఎవరిని ఆహ్వానించాలి?

ఎవరినైనా ఆహ్వానించే ముందు ప్రార్థనలో కొంత సమయాన్ని గడపాలి. దేవుడు తన వాక్యము కొరకు ఆకలిగొనిన కొందరిని సంసిద్ధపరచుచున్నాడని నీవు తప్పకుండా గ్రహించాలి. ఈ విషయంలో వాస్తవము ఏమనగా, బైబిలు అధ్యయనం చేపట్టాలని నీలో తలంపు రాక ముందే దేవుడు కొంత మంది ప్రజలను సిద్దపరచుచున్నాడు! నీవు ప్రార్థించినప్పడు కొంత మంది ప్రజలు నీకు తటస్తించుదురు (ఎదురుపడుదురు), వారిని ఆహ్వానించాలి అని నీవు గుర్తిస్తావు. మొదట్లో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో ప్రారంబిస్తే చాలు. నీవు కొనసాగిస్తూ ఉండగా ఆ గుంపు పెద్దదగుటకు అవకాశం ఉంటుంది. చిన్న గుంపును ప్రారంభించడమే ఉత్తమము.

## ఎంత సమయము అవసరము?

బైబిలు అధ్యయనం జరిగించిన అనుభవస్థులైన నాయకులు గుర్తించినదేమనగా, ఒక గంటసేపటికన్నా ఎక్కువ తీసుకోవడం చాలా దీర్ఘమైన సమయం. ప్రతిసారి సుదీర్ఘమైన సమయాన్ని పొడిగిస్తె పాల్గొన్నవారిలో కొందరు ఆసక్తిని కోల్పోయి అధ్యయనానికి రావడం మానుకుంటారు. అందుచేత సానుకూలమైనా కాలనిర్ణయ పట్టిక పెట్టాలి. కొన్నిసార్లు అధ్యయనమును నీవు పొడిగిస్తూ ఉంటావు, కాని నీ గుంపు విషయంలో అప్రమత్తముగా ఉండాలి.

# నేను ఎలా సిద్ధపరచాలి?

ఉత్తమ బైబిలు అధ్యయనములు ప్రమాదవశాత్తు "ఎన్నడూ జరగవు" అవి జాగ్రత్తగా సిద్ధపరచబడును. మొదటిగా నీవు అధ్యయనం చేయునప్పడు దేవుడు నీ హృదయంతో మాట్లాడుటకు అవకాశమునిమ్ము, ఆయన వాక్యము నీలోనికి లోతుగా దిగిపోయి పనిచేయనిమ్ము. రెండవదిగా, నీ అధ్యయనమును తీవ్రంగా పరిగణించి తగినంత సమయాన్ని కేటాయించినట్లయితే మూల పాఠము నీకు తృప్తికరముగానుండి నీ గుంపును ప్రభావితమైన రీతిగా నడిపించగలవు. నీ అధ్యయన సమయములో తొందరపడినట్లయితే దేవుడు ఉద్దేశించిన ప్రభావము ఆ అధ్యయనములో ఉండకపోవచ్చు. ఎప్పడైతె నీవు సంపూర్ణంగా సిద్ధపడి నిజంగా దేవుని సత్యముచేత పట్టబడినట్లయితే ఆ అనుభవాన్ని నీవు నేర్పుచున్న వారిలో కూడా చూడగలవు.

మూలపాఠమును పలుమార్లు చదివిన తరువాత అభిప్రాయములను సంక్షేపమును ఉపయోగించి వేరుపరచాలి. వాక్యసముదాయాలు ఎక్కడ ప్రారంభించి ఎక్కడ ముగిసాయో చూడాలి. ఇది పూర్తిగానున్న ఆలోచనేనా లేక ఇది మరుసటి వాక్య సముదాయానికి కూడా అన్వయిస్తుందా, ఇక్కడ దీని అభిప్రాయమేమి? అని ప్రశ్నించుకోవాలి?

మూలపాఠమును సంక్షేపముచేసిన తరువాత, నీ పరిశీలనలు, వివరణలను మరియు ఆచరణలను పటము చేయడం మొదలు పెట్టాలి. ఒకసారి ఇది పూర్తిచేస్తే నీవు ప్రశ్నలతో సిద్ధపడుచున్నావన్న మాట. మూలపాఠములోని ప్రతి విభాగమునుండి ముఖ్య అభిప్రాయాలను రాబట్టి ప్రశ్నలను అడగాలి. మూలపాఠము వ్రాయబడిన వరుసక్రమములోనే నీ ప్రశ్నలు కూడా ఉండాలి. ఒక పద్ధతిగాను వ్యవస్థగానూ మూలపాఠమును మనము అధ్యయనం చేస్తున్నామని గుర్తుంచుకోవాలి.

# నేను ఎలా నడిపించాలి?

ఒకసారి మూలపాఠము నుండి ప్రశ్నలను అభివృద్ధి చేసుకుంటే ఇక నీవు నీ గుంపును అధ్యయనం కొరకు నడిపించడానికి సిద్ధపడినట్లే. నీ స్వంత ప్రశ్నలకు నీవు జవాబు చెప్పకూడదని గుర్తుంచుకో. ఒక వేళ నీ గుంపులోనివారు ప్రశ్నలను అర్థం చేసుకోలేకపోతే దానిని వేరుపదాలతో మార్చుము. ఎల్లప్పడూ జవాబులకొరకు నీ గుంపును మూలపాఠమువైపునకే నడిపించాలి.

ఒక పాఠ్యపుస్తకములాగా లేఖనాలను సంప్రదించుటకు మరువవద్దు. నేర్చుకొనేందుకు మనము వాటినే తరచి చూడాలి. సాధ్యమైనంతవరకు మూలపాఠమే తనతో మాట్లాడనివ్వుము.

# నీ నాయకత్వమును స్వపరిశీలించుకోవడం

ఒక అధ్యయనం తరువాత దాని గురించిన పరిశోధన పట్టిక నీ స్వంతగా చేసుకోవచ్చు, నీ అధ్యయనంలోని మరొక క్రైస్తవుడిని ఆహ్వానించి నీతో కలిసి పరిశోధించవచ్చును. ప్రారంభించేముందు నీవు నడిపించిన అధ్యయన గుంపులో నీ ప్రార్ధనకు జవాబు దొరికినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపడం మంచిది. అధ్యయనం బాగుగా సాగినందునా పాల్గొన్న ప్రతి వ్యక్తికి ఆయన వాక్యం గుర్తించదగిన రీతిగా ప్రయోజనకరంగా ఉన్నందునా ఆయనకు వందనాలు తెలియజేయవచ్చును.

## నీ సిద్ధపాటు

1. సిద్ధపాటు కొరకు తగినం సమయాన్ని యోగ్యమైన రీతిగా కేటాయించావని అనుకుంటున్నావా?
2. బోధించిన ముఖ్యమైనవాటిపై స్థిరమైన పట్టు సాధించగలిగావా. బోధించబడినవి నీపై ప్రభావం కలిగించాయా?
3. తదుపరి అధ్యయనం కొరకు నీవు సిద్ధపడుచుండగా ప్రార్ధించినవాటిలో మార్పులు చేయాలనుకొంటున్నావా?

## నీ వైఖరి

1. అధ్యయనంలో దేవుడు తన కార్యం చేయాలని నిరీక్షించావా?
2. వ్యక్తిగతముగా ప్రతివారిపట్ల ఆసక్తి చూపగలిగావా, వారిలో ఎవరైనా సమస్యతో కాని లేదా ఒక ప్రశ్నతో కాని నీ యొద్దకు వచ్చినప్పుడు వారిని వారి సమస్యలను నీవు ఆహ్వానిస్తున్నావని వారికి అనిపిస్తుందా?
3. గుంపులోని ఇతరులనుండి నేర్చుకునేందుకు నీకు మనస్సుందా?

## వాతావరణము

1. అది వాడుకలేని మరియు సహజమైనదేనా?
2. సాదారణంగా ప్రజలు రావడానికి ఇష్టపడే స్థలమేనా?
3. ప్రజలు హాజరౌతున్నందుకు ఏరీతిగా వారిని ప్రోత్సహించి ఆదుకొనగలుగుతున్నావు?

## సమయం

1. ఒకే వాక్యభాగము నుండి మరల అధ్యయనం చేయవలసి వస్తే దాని సామార్థ్యాన్ని నీవు మార్చగలవా?

2. ప్రణాళిక ప్రకారమే నీవు ప్రారంభించి ముగించగలిగావా?

## చర్చ (పర్యాలోచన)

1. ఒక చర్చను నిర్వహించుటవలన నీవు నేర్చుకున్న విషయాలను పట్టిక చేయుము. తరవాత గమనించు :

   a. చర్చకుగల మార్గదర్శక సూత్రములను నీ గుంపు అర్థము చేసుకున్నారా?
   b. నీ గుంపువారు జవాబులను కనుగొనేందుకు మూలపాఠములోనికి వెళ్ళగలిగారా?
   c. నీ స్వంత ప్రశ్నలకు జవాబివ్వకుండా నిన్ను ఆపుకోగలిగావా? (అయితే గుంపులోని ఒక సభ్యుడిగా వాటిని అప్పడప్పడు పంచుకోగలిగావా)
   d. అవసరమైనప్పడు నీ ప్రశ్నలను మార్చిన వాక్యసముదాయాలతో చేయగలిగావా?
   e. ప్రశ్నలలో ఎక్కువ వాటికి ఒక్క జవాబుకంటె అధికమైన వాటితో ప్రోత్సహించగలిగావా?
   f. పాలుపొందినవారికి సహాయము కలుగునట్లు వ్యక్తిగతముగా క్రియ జరిగించునట్లు ఏదైనా ప్రభువును అడుగగోరుచున్నావా?
   g. పాలుపొందినవారిలో ఎవరితోనైనా వ్యక్తిగతముగా మాట్లాడి నీవు సహాయము చేయాల్సిన వారెవరైనా ఉన్నారా?

## ఉద్దేశము

1. వాక్యభాగములోని ప్రధాన అభిప్రాయములను చర్చ ఎత్తిపట్టగలిగినదా? అవి నొక్కి చెప్పబడి ప్రజలు వాటిని తమ ఆలోచనల్లో మరియు ఆచరణల్లోకి తీసుకొనగలిగారా?

2. ముఖ్యమైన అభిప్రాయములన్ని కలిసికట్టుగా ఉండి సమగ్రమైన అర్థమును ముగింపులో ఇవ్వగలిగినవా?

3. అధ్యయనము తన లక్ష్యాన్ని చేరుకుందని నీవు తృప్తిచెందావా - పాల్గొన్నవారిలో కొందరు నేర్చుకున్న సత్యాలను తమకు అన్వయించుకున్నారని కనబడుతోందా?

# పరిగణింపవలసిన కొన్ని సామాన్యమైన సంగతులు

➢ వెలికితీయబడే ప్రశ్నలకు జవాబులను మూలపాఠము నుండియే నిరీక్షించండి, అంతెగాని మీ నాయకుడి నుండి కాదు.

➢ పరిగణనలోని పాఠ్యభాగమందే నిలిచియుండుము. కొన్ని సంధర్భాలలో దాని నేపధ్యసమాచారము అవసరమై ఉండును, కాని వెనువెంటనే కనబడే సంధర్భము నుండి పనిచేయుటుకు నేర్చుకావాలి.

➢ చర్చిస్తున్న అంశానికే కట్టుబడి ఉండండి - అంశము నుండి తొలగిపోవడం చాలా తేలిక.

➢ గుంపుగా అధ్యయనం చేసేటప్పడు ప్రతి వ్యక్తి సహకరించడం ఎంతో ప్రాముఖ్యం. ఎవరైతే స్వేచ్ఛగా ఎక్కువగా మాట్లాడగలరో అట్టివారు నెమ్మదిపరుడైన వ్యక్తిని పరిగణనలోనికి తీసికొని ఆ వ్యక్తి కూడా సహకరించే విధమైన అవకాశమును కల్పించాలి.

➢ ఎవరైనా క్రొత్త వ్యక్తులు గుంపులో చేరినప్పడు, మార్గదర్శక సూచనలను పునరావృతం చేయడం సహాయకరముగా ఉంటుంది.

ప్రశ్నలు అడుగుచున్నప్పడు మూలపాఠములోని సమాచారమును కనుగొనుటకు అధ్యయన గుంపుకు సమయమివ్వాలి. కొన్నిసార్లు ఒక ప్రశ్న తరువాత చాలాసేపు నిశ్శబ్ధం ఉంటుంది. తొందరపడకుండా జాగ్రత్త వహించండి, ఎందుకనగా జవాబుకొరకు వారు మూలపాఠమును వెదకుతూ ఉండవచ్చు. చాలా ప్రశ్నలు ఒకటికంటే ఎక్కువ ప్రతిక్రియలను పుట్టిస్తాయి. అందుచేత గుంపు నుండి ఎక్కువ ప్రతిక్రియలను ఎదురు చూసేందుకు వెనుకాడవద్దు. మొదటి ప్రతిక్రియ తరువాత, అది "సహాయకరముగా ఉన్నది" ఎవరైనా మరి దేనినైనా చూడగలుగుతున్నారా? లేదా "మంచి అంతర్‌దృష్టి" అన్న మాటలతో అదనపు వ్యాఖ్యానాల కోసమై ప్రోత్సహించవచ్చు. మీరు కలుసుకొనే మొదటి కొన్నిసార్లు మీ చర్చ నెమ్మదిగా కొనసాగవచ్చు అయితే ఆ పద్ధతికి ప్రతివారు అలవాటు పడుచుండగా అది అభివృద్ధి చెందుతుంది. కొందరికి బైబిలును ఈ విధముగా చర్చించడం వారి మొదటి అనుభవముగా ఉండవచ్చునని గుర్తుంచుకొండి.

చర్చలో సహకరించేవారి నుండి క్రొత్త లేదా వ్యత్యాసమైన విషయాలు వ్యక్తమైనప్పడు చింతించవద్దు. దేవుడు కార్యము చేస్తున్నాడని ప్రతివారి అభిప్రాయాలను చక్కదిద్దడం ప్రతివారిని వాక్యము యొద్దకు నడిపించడమే నాయకుడి బాధ్యత. గనుక వాక్యమే వారిని సరిచేయనిమ్ము! సమస్యలను కలిగించడమే కొందరికి అలవాటుగా ఉంటుంది. అలాంటివారిని చర్చ ముగించేవరకు ప్రశ్నలను తమతోనే ఉంచుకోనమని చెప్పి తరువాత వారితో వ్యక్తిగతముగా మాట్లాడవచ్చు. ఎలాగైనా వారితో ఆఖరిలోనైనా తప్పక మాట్లాడుము.

కొన్నిసార్లు చర్చ మధ్యలో, పాల్గొన్న వారిలో ఒకరు నీవు ఇంకా అడగని ప్రశ్నకు జవాబును నిరీక్షించని విధముగా తీసుకురావచ్చు. అలాంటి సన్నివేశంలో, తరగతిలో లేవనెత్తబడిన సమస్యను ఆ సమయంలోనే చర్చించాలి. నొక్కి వక్కాణించుటకై నీ భోదనాసంక్షేపములోని క్రమము చొప్పన ఆ ప్రశ్నను ప్రస్తావిస్తూ ఇంతకు మునుపు చేయబడిన వ్యాఖ్యానములను మరియు ఆ విషయముపై జరిగిన చర్చను గుర్తుచేయాలి.

కొన్నిసార్లు చర్చ చాలా ఆసక్తికరంగా సాగుచుండగా వెంటనే సమయముదాటిపోయిందని అందరూ అయిష్టతతో ఉన్నారని నీవు గుర్తిస్తావు. మంచి చర్చ జరగాలని నీకున్ననూ పాఠ్యభాగమునుండి దేవుడు మాట్లాడాలని కూడా నీకుంటుంది. నీవు పాఠ్యభాగములోని సగభాగముపైనే దృష్టి పెడితె గుంపులోని వారికి కూడా సగము తొలగిపోతున్నారని తెలియగానే, వారిని వెనక్కి నడిపించి తదుపరి ప్రశ్నకు తీసుకెళ్ళడం నేర్చుకోవాలి.

నీ ప్రతి అధ్యయనం తదుపరి, నీ నాయకత్వమును బలపరచుకునేందుకుగాను ఈ పుస్తకములో అందించిన (పేజి 54-55) నాయకత్వప్రశ్నల స్వపరిశీలనకు వెళ్ళాలి.

దేవుడు కొద్దిమంది లేక ఎక్కువ మంది కలిగిన గుంపులలో, ఒక బైబిలు అధ్యయనం ద్వారా కార్యము చేయగలడు. ఏది ఏమైనా, అనుభవం చెప్పనదేమనగా ఒక గుంపు ఏడు లేక ఎనిమిది మంది సభ్యులుగా ఎప్పడైతే ఎదుగుతుందో అప్పడు చర్చ అంత ఫలవంతముగా ఉండక ఏదో కోల్పోయినట్లు కనబడుతుంది. నీ లక్ష్యము ఒకవేళ యదార్ధముగా మరియు బహిరంగముగా దేవుని వాక్యమును చర్చించడమే అయితె నీ గుంపును చిన్నదిగా ఉంచడమే ఉత్తమం. ఒక వేళ ఆ గుంపు అనుకూలమైనదిగా లేకపోతే, దానిని రెండు చిన్న గుంపులుగా వేరుపరచి రెండవ గుంపుకు బోధించుటకు ఎవరినైనా సిద్దపరచాలి.

చిన్న గుంపులు సంఘ అభివృద్ధికి ఆత్మీయముగా, భౌతికముగా తోడ్పడి కీలకపాత్రను పోషించగలవు.

# చిన్న గుంపు శక్తి

చిన్న గుంపును అర్థముచేసుకోవడం ప్రతి నాయకుడికి సందిగ్ధమైనదే. చాలాసార్లు గుంపులు ప్రారంభించబడి ఎంతో ఉత్సాహంతో కూడి వస్తారు, కాని త్వరలోనే వారు ఓడిపోతారు. ఎందుకిలా జరుగుతుంది? అనేక కారణాలు ఉండవచ్చు, ఇతరుల భావములను గ్రహించలేని నాయకుడు, గుంపులో వ్యక్తిత్వ సంఘర్షణలు లేదా నిజమైన ప్రణాళిక లేకపోవడం లాంటివి కావచ్చు.

ఒకగుంపు ఓడిపోతె దానికి ఎప్పడు ఓ కారణం ఉంటుంది. ఏదైనా, ఓడిపోవడం జరగకూడదనుకుంటే గుంపు శక్తికిగల కొన్ని మౌలిక సూత్రాలను శ్రద్ధగా గమనిస్తే చాలు. ఒక గుంపు పనచేయాలంటే, ఆలోచన లేకుండా చేయకూడదు అన్నది తెలుసుకోకుండా కొన్ని గుంపులు జరుగుతుంటాయి. వాళ్లెందుకు నిలిచి ఉంటారంటే తమకు తెలియకుండానే గుంపు శక్తి యొక్క సూత్రములను సరిగ్గా ఆచరించడం ద్వారానే.

## ఉద్దేశము (లక్ష్యము) మరియు ఆత్మాశ్రయ ధోరణి

గుంపులు రెండు మౌలికస్థాయిలపైనా పనిచేస్తుంటాయి : ఉద్దేశము మరియు ఆత్మాశ్రయ ధోరణి ఇవి రెండు ఒకటితో ఒకటి కలసి సహకరించకపోతె, నాయకుడు ఇబ్బందులనెదుర్కొంటాడు. లక్ష్యమువైపు ఉన్న గుంపు వారి ముందున్న పనికి లక్షమును ఏర్పరచుకుంటారు, బైబిలు అధ్యయనము, ప్రార్థనా కూడికా, సభాకూడిక, సంగీతబృంధం మొ॥

ఆత్మాశ్రయధోరణిగల గుంపులోనే అంతర్గత గుంపుల సంభంధాలు, అలాగే వ్యక్తిగతముగా ఒక్క వ్యక్తి ఒకే గుంపుగా భావించడం. గుంపులు భావోద్రేకములతో, ప్రతికూలాభిప్రాయములతో, అక్కరలతో మరియు వ్యక్తిగత లక్ష్యాలతో ఉన్న ప్రజలతో చేయబడి ఉంటాయి.

గుంపులోని ప్రతి వ్యక్తి నిశ్శబ్దముగా "ఈ గుంపులో నా స్థానం ఏమిటి? నా అభిప్రాయాలని ప్రజలు అంగీకరిస్తారా? నేను ఆత్మీయుడనని, దయగలవాడినని, మేధావినని, ఈ గుంపు నన్ను గుర్తించడానికి నేనేమి చెయ్యాలి? లేదా నీవు పరిగణించే ప్రతి లక్షణములు నాలో ఉన్నాయని గౌరవించబడుటకు అవి యోగ్యమైనవని నా అభిప్రాయములను చెబితే వీళ్ళు అంగీకరిస్తారా?" అని తన్ను తానే ప్రశ్నించుకుంటాడు. ఒక వ్యక్తి ఈ ప్రశ్నలకు జవాబును కనుగొనేంతవరకు, వారు నిజానికి తమ లక్ష్యమును గుర్తించనట్లే. (బైబిలు అధ్యయనము, ప్రార్ధనా, మొ॥)

ఈ ఆత్మాశ్రయ ధోరణి దగ్గరే అసలు సమస్య ఎదురౌతుంది, దీనికి మనము దగ్గరుండి దృష్టిసారించాలి. కొన్ని గుంపులు ఎప్పటికి దేనిని పూర్తిచేయకపోవడం గుర్తించారా? వారు యెషయా 1తో ప్రారంభిస్తారు. ఐతే రెండు వచనాలను మాత్రమే తెలుసుకొని ఉంటారు, లేక ఒక కూడిక కోసం ప్రణాళిక చేసి,

అరగంట ముందు మా త్రమే ఆరాధనను క్రమముగా నడిపించే నాయకున్ని ఆహ్వానించుటకు తీర్మానిస్తారు. పనిలో నిమగ్నమగుటకు బదులు సభ్యులు వాదించుకుంటారు, ఎగతాళి చేస్తూ ఉంటారు, అందరూ ఒక్కసారిగా మాట్లాడతారు, లేదా అసలు ఒక్కరుకూడా మాట్లాడరు. ప్రతి గుంపు కూడా ఉద్దేశము (లక్ష్యము) మరియు ఆత్మాశ్రయధోరణి ఈ రెండు వైపులు శ్రద్ధ చూపించాలి. గ్రుడ్డిగా పనిమీద ఏకాగ్రత చూపె గుంపులు గొప్ప పమాదంలో ఉన్నాయి. త్వరగా లేదా ఆలస్యంగానైనా గుంపు సంబందాలు ఉద్దేశించిన లక్ష్యములను నేరవేర్చుటలో భంగపడతాయి.

ఒక నాయకుడిగా గుంపులోని ఒత్తిళ్లతో, ఇబ్బందులతో ఎలా వ్యవహరించాలో నేర్చుకోవాలి. ఆత్మాశ్రయధోరణి స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే గుర్తించడం నేర్చుకోవాలి. గుంపులో మాటలతో అరుదుగా పంచుకునే భావోద్రేకములను గ్రహించుటకు ప్రయత్నించాలి. "ఈ బైబిలు అధ్యయనంతో. నాకు విసుకొచ్చింది" అని ప్రజలు చెప్పరు బదులుగా ఆసక్తిగా పాల్గోవడం ఆపేస్తారు, కుర్చిలో జారగిలపడతారు. లేదా కిటికిలో గుండా చూస్తూ ఉంటారు. మాటల ద్వారా కాకుండా వారు ఏదో ఒక మార్గములో సమాచారమును అందిస్తుంటారు. నిద్రించే వ్యక్తి ఏదో  చెబుతున్నాడని తెలుసుకో! మాటలు కూడా మన భావాలకు భిన్నంగా ఉండవచ్చును. ఎర్రబడిన ముఖముతో కోపముగా నేను ఉండి కూడా, నాకు కోపము రాలేదని పట్టు పట్టవచ్చు. అన్ని మార్గాలద్వారా ప్రజలు సమాచారమును అందిస్తారు, అందుచేత మాటలులేని సమాచారములోని అర్థములను తెలుసుకునేందుకు మనం నేర్చుకోవాలి.

గుంపులో ఏం జరుగుతోంది అని తెలుసుకునేందుకు బహుశ ఖచ్చితమైన మార్గము నీకు నీవే ఓ ప్రశ్నను వేసుకోవడం. "ఈ క్షణంలో నా భావములు ఏమిటి?" ఒక వేళ నేను కలవరముతో, చిరాకుతో, లేదా రక్షణాత్మకంగా ఉంటే ఎక్కడో పొరపాటు ఉన్నదని అర్థం. సమస్య తేటగా ఉన్నట్లయితే దానిని బహిర్గతం చేసి వ్యవహరించు.

"మీలో కొందరు కలవరముతో  ఉన్నట్లు కనబడుతోంది. దాని గురించి మాట్లాడాలనుకుంటున్నారా?" ఒకసారి ఆత్మాశ్రయధోరణిగల భావాలు వ్యక్తపరిస్తే, అది ఆ గుంపువారికి ఒక నిర్మాణాత్మక అనుభవముగా ఉంటుందేగాని పాడుచేసేదిగా ఉండదు. ఉద్దేశము లేక లక్షము (బైబిల్ అధ్యయనం మొ॥) అను అంశము నుండి గుంపు యొక్క దృష్ఠి ఆత్మాశ్రయధోరణి అను విషయము వైపు మారినను ఆ సమయము లాభకరముగా ఉంటుంది అని చెప్పట అసాధారణమైనది కాదు.

ఒక చిన్న బైబిలు అధ్యయన గుంపులో ఒక యౌవ్వనస్తురాలు చురుకైన సభ్యురాలిగా ఉండి ప్రతి కూడికలో ఆమె ఎంతో స్వేచ్ఛగా పాల్గొనేది. ఒక రోజు ఆమె వచ్చి సగం అధ్యయనం అయ్యేంతవరకు మౌనంగా కూర్చుంది. నాయకుడు ఆమె మౌనంను గుర్తించి అధ్యయనాన్ని ఆపి, ఆమె సమస్య ఏమిటో తెలుసుకోగోర్యాడు. అప్పడు ఆ యౌవ్వనస్తురాలు పొంగివచ్చిన దుఃఖాన్ని ఆపుకోలేక తన తల్లి ఎంత

తీవ్రంగా అస్వస్థతకు గురి అయి ఉన్నదో చెప్పింది. వెంటనే గుంపు వారు ఆమె తల్లి కోసం ప్రార్థనలో ఏకీభవించి ఆ యౌవనస్తురాలికి పరిచర్య చేసారు. ఆ గుంపు విద్యాపరమైన స్థితి నుండి ప్రేమ శ్రద్ధాసక్తులుగల గుంపుగా మారిపోయింది. అలాంటి సంధర్భాలనుండి అవి అభ్యంతరంగా కనబడినను, తద్వార సంభందాలు, సంఘర్షణలు, ప్రేమ, క్షమాపణ మరియు నిజాయితి, విలువైన పాఠాలను లోతుగా మనల్ని గురించి నేర్చుకుంటాం. మరోమాటలో, లేఖనాలలోనుండి తరచుగా మనం మాట్లాడే మాటల అర్థమును అనుభవముతో నేర్చుకుంటామన్నమాట.

## పరస్పర సంభందానికి గల నమూన

గుంపులో ప్రజలు కొన్ని విషయాలలో ముందుగానే స్పందిస్తారు. వాటిలో కొన్ని చర్యలు సహాయముగాను మరికొన్ని అభ్యంతరంగాను ఉంటాయి. కొన్ని విధములు : / వారిలో

- అతిగా మాట్లాడేవారు - అన్నిటిని గూర్చి ప్రతిసారి ఏదో ఒకటి చెబుతుంటారు.
- సిగ్గుపడే వ్యక్తి - అపూరూపంగా ఏదైనా చెప్తారు.
- పరిశీలించువాడు - ప్రతిదానిని పరికిస్తాడు గాని పాల్గొనడు.
- హాస్యకారుడు - ఎప్పడూ ఏదో ఒక హాస్యయుతమైనది చెబుతుంటాడు.
- పట్టాలు తప్పేవాడు - వివరాలు తెలియచేసే సభ్యుడు. సంభంధములేని సంగతులను తెచ్చేవాడు.
- తర్కించేవాడు - బలమైన అభిప్రాయములను కలిగి సులభంగా వాటిని వదలనివాడు.
- దాచుకున్న విషయములు - వేరే సంగతులను మనస్సులో ఉంచుకుని వాటిని బయటపెట్టనివాడు.

## వేరు-వేరు రకములతో వ్యవహరించడం

### అతిగా మాట్లాడేవారు :

ఈ వ్యక్తిని పక్కకు తీసుకెళ్ళి, కలవరపెట్టకుండా, ప్రతిఘటించకుండా అతనితో వ్యక్తిగతంగా మాట్లాడుతూ "చూడు సురేశ్, మన గుంపులోని ఇతరులు ఎక్కువగా మాట్లాడేందుకు నీ సహాయం నాక్కావాలి. నీవు పంచుకునే అభిప్రాయాలను నిజంగా నేను మెచ్చుకుంటున్నాను, కాని గుంపులోని మిగతవారు కూడా పాలుపంచుకునేందుకు నీవు సహాయం చేయాలి. నేను ప్రశ్న అడిగినప్పడు జవాబును ముందుగా నువ్వు చెప్పడానికి ప్రయత్నించకు. ఇతరులు మనతో చేరుకుని వారి తలంపులను పంచుకునేందుకు ప్రోత్సహిద్దాం.

## సిగ్గుపడే వ్యక్తి

వారి పేరును పిలిచి నేరుగా ఆ వ్యక్తినే ప్రశ్నించు. ఇది వారు కూడా పాలుపంచుకునేట్లు చేస్తుంది. వారి జవాబు గూర్చి నిర్ణాణాత్మకమైన వ్యాఖ్యానాలు చేస్తూ “బాగా పరిశీలించారు” లేదా “బాగా గుర్తించారు!” అని అంటూ ఉండాలి.

## పరిశీలించువాడు

నేరుగా ప్రశ్నించుటతో ఈ వ్యక్తిని రప్పించాలి. కొన్నిసార్లు ప్రజలు పరిశీలిస్తారు ఎందుకంటే గుంపులోనివారు తమను అంగీకరిస్తారు అన్న నమ్మకం వీరికి ఉండదు. అందుచేత వారిని దీనత్వంతోను మరియు అంగీకారముతోను ఆకర్షించాలి.

## హాస్యకారుడు

ఈ వ్యక్తి గుంపులోనివారు బిగుసుకుపోకుండా మరింత తేలికగా పాల్గొనేందుకు ఎంతో సహాయపడతాడు. అయినా కొన్నిసార్లు ఈ హాస్యప్రవృత్తి చెరుపు చేస్తుంది. ఇది ఒక సమస్యగా మారినట్లయితే, ఆ వ్యక్తిని ప్రక్కకు తీసుకెళ్ళి వారితో నవ్వు పుట్టించే మీ తలాంతును మెచ్చుకుంటున్నాను అని చెబుతూ దానిని సమంజసంగానూ సముచితముగానూ ఉపయోగించమని నచ్చజెప్పాలి.



## పట్టాలు తప్పేవాడు

ఈ విధమైన వ్యక్తితో తెలివిగా నైపుణ్యంతో వ్యవహరించకపోతే ఒక గుంపుకు నిజమైన సమస్యగా మారిపోతారు. ఈ వ్యక్తిని మూలపాఠము మరియు అంశానికి తిరిగి తీసుకురావడం నేర్చుకోవాలి. “అది చాలా ఆసక్తి కలిగించే విషయం, దాని గురించి మనము మరి ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు” అని చెబుతూ ఆ వ్యక్తి ప్రతిస్పందించడానికి సమయము నివ్వకుండా గుంపును మూలపాఠమువైపుకు మరొక ప్రశ్నతో తీసుకెళ్లాలి.

## తర్కించేవాడు

ఒక వ్యక్తి తరచూ సమస్యను తెచ్చేవాడిగా ఉంటే అతన్ని పక్కకు తీసుకెళ్ళి మాట్లాడాలి. అతని అభిప్రాయాలతో పాటు ఇతరులు తమ అభిప్రాయాలను కూడా వారు వ్యక్తపరచేందుకు అవకాశమిస్తూ

తనతో విభేదించే వారి అభిప్రాయాలను అనుమతించాలని అతడు గుర్తించేట్లు చేయాలి. ఇలాంటి వ్యక్తిని నాయకుడు నియంత్రించకపోతే, గుంపులోనివారు తాము సవాలు చేయబడుతామన్న భయంతో చర్చలో పాల్గొనకుండా ఉంటారు. ఈ వ్యక్తి ఒక తర్కమును ప్రారంభిస్తే లేదా ఎవరైన ఇద్దరు సభ్యులకు విభేదించే తర్కములు ఉంటే అవి వాదనగా మారిపోతాయి, అలాంటి సంధర్భాన్ని నాయకుడు తన అదుపులో పెట్టుకోవడం ఎంతో ముఖ్యం. రెండు అభిప్రాయాల విలువను గుర్తించాలి మరియు ఈ విషయంలో ఇతరులకు కూడా బలమైన అభిప్రాయాలు ఉన్నాయని చెప్పి తమ వాదనలను ఆపి అధ్యయనమును కొనసాగించాలని చెప్పాలి.

## దాచుకున్న విషయములు

అధ్యయనానికి ఒక వ్యక్తి అడ్డుగా ఉన్నాడని నీకు తెలియగానే ఆ వ్యక్తిని బాధించుచున్నదేమైనను దానితో వ్యవహరించడం చాలా ప్రాముఖ్యం. ఏదైనా చర్య తీసుకునేముందు నిశబ్ధంగా వారికోసమై ప్రార్ధించు. కొన్నిసార్లు ఇలా మాత్రమె చేయవలసిన అవసరత ఉంటుంది. ఏదేమైనను, ఆ వ్యక్తికి సహాయం చేయాలని నువ్వు భావిస్తే అధ్యయన సమయంలో ఒక ప్రశ్నగాని ఓ మాటగాని అతనికి సహాయంగా ఉంటుంది. "మధూ, ఈ రాత్రి చాలా మౌనంగా ఉన్నావు, ఏమిటి సమస్య?" లేదా, "ఈ రాత్రి నువ్వు ఎక్కడో ఉన్నట్లుంది, అదేదో చెబితే మేము నీతో ప్రార్ధించ వచ్చును గదా" అన్న మాటలతో సహాయం చేయవచ్చు.

## గుంపు వాతావరణం

ఏ గుంపుకైన వాతావరణం ఎంతో ప్రాముఖ్యం. ప్రజలు ప్రేమను, అంగీకారమును మరియు వెచ్చదనమును అనుభవించగలిగితే ఆ గుంపు ఆరోగ్యవంతముగా ఉంటుంది. సరియైన వాతావరణముతో ఉన్నట్లయితే ఆ గుంపు బహూశా తీవ్రమైన సమస్యలను అడ్డుపడే ప్రవర్తనలను అధిగమించవచ్చు.

గుంపులోని ప్రతివ్యక్తి, అంగీకారమును మరియు తీర్పులేని గుణలక్షణములను అనుభవించినట్లయితే వారు అధ్యయనములో నిరాటంకముగా పాలుపొందగలరు. సమస్యలు తరచుగా ఎలా మొదలవుతాయంటే ఒక వ్యక్తి తాను అతికొద్ది మంది మాత్రమే పంచుకునే దేవుని చిత్తమును గూర్చిన ప్రత్యేకమైన సంగతులను లేదా ఆత్మీయ పరిపక్వతను పొంది ఉన్నానని తన్ను గూర్చి పరిగణించినప్పడే అని తెలుసుకోవాలి. ఇది జరిగినప్పడు మనం చేయగలిగిందేమి ఉండదుగాని ఇతరుల తీర్పుతో ఏకీభవించాల్సి ఉంటుంది. నిజంగా మనము ఎలా ఉన్నామో అలా మనల్ని చూసుకొనగలిగితే (పాపులం, దేవుని చేత ప్రేమించబడినవారమైననూ పడిపోయిన ప్రజలం) అప్పడు తీర్పుచేసే మన స్వభావాలను విడిచిపెట్టడమే గాక, మనము నిజాయితిగలవారముగానూ మారగలం.

**Believers Church**
Manjadi Junction P.O.
Tiruvalla, Kerala - 689 105
www.bcasia.org